ప్రజాశక్తి

గురువారం 24 అక్టోబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

కార్మికుల కష్టం దళారీల పాలు

- అమలుకాని కనీస వేతనాలు
- పే స్లిప్‌ల్లోనూ మాయ
- చూపించని ఇఎస్ఐ, పిఎఫ్ యాజమాన్య వాటా
- కొత్త వేతనాలపై కార్మిక శాఖ ఉత్తర్వులు



SRI VENKATESWARA ENTERPRISES

Pay Slip month of JULY - 2024 issue date 10- AUGU - 24

Name	: [redacted]		D. O. J.	:
UAN No.	: [redacted]		Employee ID No..	: [redacted]
ESI No.	: [redacted]		PF Amount (12%)	: 1429
WORKING DAYS	: 26	11908	ESI Amount (0.75%)	: 127
OTHERS	: 11	5038	Meals Book	: 0
PH	: 0	0	Tea Book	: 0
Total working & others days	: 37	16946	Adavance	: 0
	: 15390		Total Amount	: 1556
EL AMOUNT	: 573		EL Days	: 1.25
Net Amount	: 15962		wage per day	: 458
DEPOSITED IN A/C NUMBER	SBI			

అభిజిత్‌కు కార్మికులను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ ఇచ్చిన వేతన స్లిప్పు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని అచ్యుతాపురం, పరవాడ, రాంబిల్లి ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయడంలేదు. అనేక కంపెనీలు కాంట్రాక్టర్ల ద్వారా కార్మికులను సరఫరా చేయించుకొని తక్కువ వేతనాలకు పనిచేయించుకుంటున్నాయి. కంపెనీ కార్మికులుగా గుర్తించకుండా కాంట్రాక్టర్ల ఏజెన్సీ పేర జీతం స్లిప్‌లు కార్మికులకు ఇస్తున్నాయి. ప్రతినెలా యజమానులు తమ వాటా కింద కార్మికులకు చెల్లించాల్సిన ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లిస్తున్నదీ, లేనిదీ జీతం స్లిప్‌లో పొందుపర్చడంలేదు. కార్మికులను కంపెనీ నియమించుకుంటే కార్మిక చట్టాల ప్రకారం సౌకర్యాలు, సదుపాయాలు, వేతనాలు చెల్లించాల్సివుంది. వాటిని ఎగ్గొట్టేందుకు కంపెనీకి సంబంధంలేనట్లు కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్న కార్మికులతో పనిచేయించుకొని లాభాలునార్జిస్తున్నాయి. అటు యజమానులు, ఇటు కమీషన్లు తీసుకుంటున్న కాంట్రాక్టర్లు లబ్ధి పొందుతున్నారుగానీ కష్టపడుతున్న కార్మికులకు సరైన వేతనాలు అందడంలేదు.

అచ్యుతాపురం సెజ్‌లోని చట్ట విరుద్ధంగా కొద్ది రోజుల క్రితం లే ఆఫ్ ప్రకటించిన అభిజిత్ ఫెర్రోటెక్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలుకాలేదు. ఎంతోకాలంగా పనిచేసినా సాధారణ జీతాలే కాంట్రాక్టర్లు చెల్లిస్తున్నారు. జీతం స్లిప్‌లో కార్మికుడు ప్రతినెలా చెల్లిస్తున్న ఇఎస్ఐ, పిఎఫ్ వివరాలను చూపిస్తున్నారుగానీ, యాజమాన్యం తరపున చెల్లిస్తున్న ఇఎస్ఐ, పిఎఫ్ వాటా వివరాలు తెలియజేయడంలేదు. వాస్తవానికి నిబంధనల ప్రకారం వేతనంలో తన వాటా కింద పిఎఫ్‌కు కార్మికుడు చెల్లిస్తున్న 12 శాతానికి, యజమాన్యం తన వాటా కింద 12 శాతం జమ చేయాలి. ఇఎస్ఐ కింద కార్మికుడు తన వాటా కింద 0.75 శాతం చెల్లించాల్సివుండగా, యాజమాన్యం తన వాటా కింద 3.25 శాతం చెల్లించాలి. కార్మికులు తన వాటా కింద చెల్లిస్తున్న పిఎఫ్, ఇఎస్ఐకి యాజమాన్యం తన వాటా కింద ఆ క్రమంలో జమచేయడంలేదని కార్మికులు చెబుతున్నారు. కనీస వేతన చట్టం ప్రకారం హైలీ స్కిల్డ్, స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్ కింద విడిఎ పాయింట్లను లెక్కగట్టి కార్మికులకు వేతనం చెల్లించాల్సివుంది. అభిజిత్‌లో 2012 నుంచి ప్రొడక్షన్ విభాగంలో స్కిల్డ్ వర్కర్‌గా పనిచేస్తున్న వెంకయ్యకు (పేర్లు మార్చడమైనది) రోజుకు రూ.609 చొప్పున కాంట్రాక్టర్ చెల్లిస్తున్నాడు. హెల్పర్ సుబ్బారావుకు రూ.458, రాంబాబుకు రూ.494 కాంట్రాక్టర్లు చెల్లిస్తున్నారు. తమకు జరుగుతున్నది అన్యాయం తెలిసినా, పని నుంచి తొలగిస్తారన్న భయంతో కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికులను రెగ్యులర్ చేయకుండా కాంట్రాక్ట్ పద్ధతిన యాజమాన్యాలు పనిచేయించుకుంటున్నాయి.

కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం

మిగతా 2లో..

ఇదో రకం దాహం...

- వేలం తర్వాత మారిన 'బేరం'..
- మద్యం సేల్స్ మార్జిన్‌ను 20 నుంచి 10శాతానికి కుదించిన ప్రభుత్వం
- బెల్టు షాపుల 'గేట్ల'కు మార్గం.. ఏరులై పారనున్న మద్యం
- దుకాణం పొందిన వారికి తప్పని దు:ఖం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'సూటిగా చెప్పాలంటే ఇది సర్కారీ మద్యం 'దాహం'.. షాపులకు వేలం అయిపోయింది. ఈ దీపావళి పండగకు తమ 'మందు' బాగా పేలుతుందని భావించారు. కానీ ఆశ, నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. కారణం ఏమిటి? అని ఆరా తీస్తే. సర్కారు మోసం వెల్లడైంది. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్టు ప్రభుత్వ ఆదాయానికి మాత్రం ఢోకా లేదు. మందు బాబులపై తీవ్ర ఆర్థిక దాడిగా దీన్ని పేర్కొనవచ్చు. ఒక షాపు రోజుకు రూ.2లక్షలు అమ్మకపోతే యజమానులకు రోజు గడిచేలా లేదు. సర్కారీ లెక్క ప్రకారం విశాఖ జిల్లాలోని 155 షాపులకు రోజుకు రూ.2లక్షల చొప్పున నెలకు రూ.900కోట్ల మేర వ్యాపారం అధికారికంగా జరిగితే బెల్టుషాపుల విస్తరణ జరగకుండా ఉంటుందా?. ఈ నేపథ్యంలో షాపులు వచ్చిన వారితో షాపులు రాని వారు బేరాలు కుదుర్చుకుంటూ 'సిండికేట్'లుగా మారి 'బెల్టు'షాపుల వైపు పరుగులు తీసే ప్లాన్‌లను రచిస్తున్నారు.

అసలేం ఆశించారు? ఏం జరిగింది?

మద్యం షాపుల వేలం ప్రకటనకు ముందు ప్రభుత్వం మొత్తం సేల్స్‌పై 20శాతం మార్జిన్ ఇస్తున్నట్లు వెల్లడించింది. దీంతో వేలం వెర్రిగా దరఖాస్తులు చేసుకున్నారు. షాపులు దక్కాక 'బేరాన్ని' మార్చేసింది ప్రభుత్వం. కేవలం 10శాతమే మార్జిన్ ఇస్తామని వెల్లడించడంతో వీరంతా ప్రస్తుతం లబోదిబోమంటున్నారు. 10శాతం మార్జిన్‌తో ఏం లాభం అంటూ పెదవి విరుస్తున్నారు. ఇప్పుడు షాపులు దక్కించుకున్న వారంతా అనివార్యంగా కౌంటర్ సేల్స్ పెంచాల్సిందే. అనేక

మిగతా 2లో..

నర్సుల సంఘం ఎన్నికల్లో గంగాభవాని ప్యానల్ విజయం

▶ వార్త 8లో..

పంచారామక్షేత్రదర్శినికి 2 నుంచి ప్రత్యేక బస్సులు

▶ వార్త 8లో..

నగరంలో పాన్ ఇండియా చిత్ర యూనిట్ సందడి

▶ వార్త 8లో..

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

▶ వార్త 2లో..

మరిన్ని రైళ్లు రద్దు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుపాను కారణంగా ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో నడిచే మరో 21 రైళ్లను రద్దు చేస్తున్నట్టు ఈస్ట్ కోస్ట్ రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ తెలిపారు. ఈ నెల 23వ తేదీన 06089 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-సంత్రాగచ్చి స్పెషల్ ఎక్స్‌ప్రెస్, 22606 తిరునెల్వేలి - పురులియా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దుచేశారు. ఈ నెల 24వ తేదీన 22888 ఎస్ఎంవిటి బెంగళూరు-హౌరా హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్, 11020 భువనేశ్వర్- సిఎస్‌టి ముంబై కోణార్క్ ఎక్స్‌ప్రెస్, 12830 భువనేశ్వర్- ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 18046 హైదరాబాద్-షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు. ఈ నెల 25వ తేదీన 12829 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-భువనేశ్వర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 08422 గుణుపూర్ - కటక్ మెమూ, 20841 భువనేశ్వర్-విశాఖపట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్, 17015 భువనేశ్వర్-సికింద్రాబాద్ విశాఖ ఎక్స్‌ప్రెస్, 18463 భువనేశ్వర్-కెఎస్ఆర్ బెంగళూరు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, 20896 భువనేశ్వర్- రామేశ్వరం ఎక్స్‌ప్రెస్, 22883 పూరీ-యశ్వంత్‌పూర్ గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు. ఈ నెల 26వ తేదీన 22974 పూరి- గాంధీధామ్ ఎక్స్‌ప్రెస్, 12513 సికింద్రాబాద్-సిల్చార్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 22884 యశ్వంత్‌పూర్ - పూరి గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్, 22852 మంగళూరు సెంట్రల్- సంత్రాగచ్చి వివేక్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 12551 ఎస్ఎంవి బెంగళూరు - కామాఖ్య ఏసీ ఎక్స్‌ప్రెస్, రైళ్లను, ఈ నెల 27వ తేదీన 20895 రామేశ్వరం-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, 18048 వాస్కోడగామా-షాలిమార్ అమరావతి ఎక్స్‌ప్రెస్, ఈ నెల 29వ తేదీన 03430 మాల్దా టౌన్ - సికింద్రాబాద్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేసనట్టు ప్రకటించారు.

తోపుడు బండ్లు కార్మికులపై దాడులు ఆపాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్

ప్రజాశక్తి- ఎంవిపీ కాలనీ : జివిఎంసి పరిధిలో తోపుడుబండ్లు కార్మికులపై దాడులు ఆపాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ డిమాండ్‌చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం మద్దిలపాలెంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తోపుడుబండ్లు కార్మికులపై దాడులు పెరిగాయన్నారు. ఎక్కడ పనిచేసుకునే తోపుడు బండ్లు చిల్లర వర్తకులను అక్కడే బతకనీయాలని, సుప్రీంకోర్టు కూడా ఇదే తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని తోపుడు బండ్లు చిల్లర వర్తకులపై జివిఎంసి కమిషనర్, జోనర్ కమిషనర్, ఇతర అధికారులు ఈ రకమైన దాడులు చేయడం సరికాదన్నారు. తక్కువ రేట్లతో క్వాలిటీ ఫుడ్ తోపుడు బండ్లు కార్మికులు అందిస్తున్నారని, లాభం వచ్చినా, నష్టం వచ్చినా భరించి బ్రతుకుతున్న వారిపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. విశాఖ నగరంలో తోపుడు బండ్లు, నేల వ్యాపారాలతో సుమారు లక్ష మంది కార్మికులు బతుకుతున్నారని, పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా వారి మీద దాడులు చేయడం సమంజసం కాదని అన్నారు. తక్షణం కూటమి ప్రభుత్వం తోపుడు బండ్లు చిల్లర వర్తక కార్మికులకు ఉపాధి రక్షణ కల్పించి వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. మద్దిలపాలెం జోన్ తోపుడు బండ్లు చిల్లర వర్తకల కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు పి.వెంకట్రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 2014లో తీసుకొచ్చిన స్ట్రీట్ వెండర్స్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. తోపుడు బండ్లు కార్మికులకు స్ట్రీట్ వెండర్స్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సిరిపురం, కొటక్ స్కూల్ ఎదురుగా రైల్వే గెస్ట్ హౌస్ ఫుట్ పాత్‌పై ఉన్న తోపుడు బండ్లును జివిఎంసి అధికారులు తొలగించారని తెలిపారు. సిఐటియు నాయకులు వి.కృష్ణారావు మాట్లాడుతూ, తోపుడుబండ్లు కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. తోపుడు బండ్లు కార్మికులపై దాడులు ఆపాలని, లేకుంటే జివిఎంసి ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈసభలో సిఐటియు నాయకులు అనపర్తి అప్పారావు, కె.కుమారి, నాయకులు అప్పారావు, వై.సాయి, 15 సెంటర్ల నుంచి 120 మంది కార్మికులు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న తోపుడు బండ్ల కార్మికులు

మొదటి పేజీ తరువాయి..

కార్మికుల కష్టం దళారీల పాలు

ప్రకారం అక్టోబర్ ఒకటి నుంచి కొత్త వేతనాలను యాజమాన్యాలు చెల్లించాల్సివుంది. కార్మికులు పనిచేసిన ప్రదేశంలోని నైపుణ్యాల ఆధారంగా వేతనాలను కార్మికశాఖ నిర్ధేశించింది. అక్టోబర్ ఒకటి నుంచి అమల్లోకి వచ్చిన వేతనాలు 2025 మార్చి 31 వరకు వర్తించనున్నాయి.

హైలీ స్కిల్డ్‌లో సూపర్‌వైజర్, ఫోర్‌మేన్, ఛార్జ్‌మేన్, షిఫ్ట్ సూపర్‌వైజర్, ఆఫ్‌సెట్ ప్రింటర్, సీనియర్ కెమిస్ట్, వర్క్స్ సూపర్‌వైజర్, టెక్నికల్ సూపర్‌వైజర్, సీనియర్ మెకానిక్, సీనియర్ ఫిట్టర్, సీనియర్ వెల్డర్, సెక్షన్ ఇన్‌ఛార్జ్, డ్రాట్స్‌మెన్, కంప్యూటర్ ప్రోగ్రామర్, అసిస్టెంట్ ప్రొడక్షన్ మేనేజర్, అసిస్టెంట్ ఇంజినీర్, సమాంతర కేటగిరిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు బేసిక్ కింద రూ.10,079, విడిఎ రూ.11,790.75 కలిపి రూ.21,869.75 వేతనం చెల్లించాలి.

స్కిల్డ్‌లో లాబ్‌టెక్నీషియన్, ప్రొడక్షన్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, మిషన్‌మేన్, అసిస్టెంట్ ఫోర్‌మేన్, వెల్డర్, ఫిట్టర్, కార్పెంటర్, మిషనిస్ట్, మెకానిక్, ఎలక్ట్రీషియన్, లైన్‌మెన్, పంప్‌ఆపరేటర్, పెయింటర్, డ్రిల్లర్ తదితరులకు బేసిక్ రూ.8079, విడిఎ 9,452.5 వెరసి 17,531.5 చెల్లించాలి.

సెమీ స్కిల్డ్‌లో అసిస్టెంట్ వెల్డర్, అసిస్టెంట్ కార్పెంటర్, మెకానిక్, ఎలక్ట్రీషియన్, మెసినిస్ట్, పెయింటర్, టర్నర్, ఆపరేటర్, గ్రైండర్, డ్రిల్లర్, మేస్త్రీ, గార్డెనర్‌కు బేసిక్ రూ.6579, విడిఎ రూ.7711.25 వెరసి రూ.14,290.25 చెల్లించాలి.

అన్‌స్కిల్డ్‌లో హెల్పర్స్, అటెండర్, వాచ్‌మెన్, హమాలి, ఆయా తదితరులకు బేసిక్ రూ.5579, విడిఎ రూ.6517.25 వెరసి రూ.12,096.25 చెల్లించాల్సివుంది. కాంట్రాక్ట్ కార్మికులకు తప్పనిసరిగా అక్టోబర్ ఒకటి నుంచి పెంచిన వేతనాలు చెల్లించాలని కార్మికశాఖాధికారులు తెలిపారు.

ఇదో రకం 'దాహం'...

చోట్ల పదుల సంఖ్యలో దరఖాస్తు చేసి ఒక్కషాపూ దక్కని వారు ఉన్నారు. ప్రభుత్వం చెప్పిన 10శాతం మార్జిన్‌తో ఏమైనా మద్యం ధరలు తగ్గుతాయా? అనేది ప్రశ్నార్థకం. మద్యం మాత్రం ఏరులై పారనుంది. 'బెల్టు' షాపులు అనేక చోట్ల రానున్నాయి. తమ ఆర్థిక లక్ష్యాలను చేరేందుకు షాపులు అందుబాటులో లేని చోట్లకు రాత్రివేళల్లో లారీల్లో బ్రాండ్లను పంపించేందుకు రంగం సిద్ధమవుతోంది.

'వేలం' వెర్రిగా దరఖాస్తులు చేసి... అంతే భారీగా ఖంగుతిన్న వైనం..

విశాఖ నగరంలోని ఎన్ఆర్ఐ ఆసుపత్రి వద్దగల ఒక సంస్థను నిర్వహిస్తున్న ఒక సిండికేట్ 150 షాపులకు దరఖాస్తులు చేసుకోగా ఒక్కటి కూడా దక్కలేదు. ఉత్తరాంధ్రలో మద్యం రంగంలో ప్రముఖంగా వినపడే జనాలకు ప్రియమైన సంస్థ రూ.13కోట్లతో సిండికేట్ల ద్వారా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో 5 మద్యం డిపోల పరిధిలో దరఖాస్తులు చేసుకున్నా అతి తక్కువ షాపులే వేలంలో దక్కాయి. చాలా మంది అధికార పార్టీకి చెందిన వారు సైతం అత్యధిక షాపులకు పెట్టుకుని చేతులు కాల్చుకున్న వారు ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలు, ఉమ్మడి విశాఖ జిల్లాలోనూ లేకపోలేదు.

సర్కారీ ఆబ్కారీ లెక్కలిలా...

విశాఖ జిల్లాలోనే ప్రభుత్వ లెక్కల ప్రకారం 155 షాపులకు 4139 దరఖాస్తులకు వచ్చిన ఫీజు సుమారు రూ.83కోట్లు. ఇంత పెద్ద సంఖ్యలో వేలం పాటలకు వ్యాపారులు సిద్ధపడడానికి కారణం బ్రాండ్లు మారి, ధరలు తగ్గితే సొమ్ము చేసుకోవచ్చని ఒకటైతే, మద్యం అమ్మకాల్లో వచ్చిన 20శాతం లాభం తీసుకోవచ్చని భావించారు. అసలు లెక్క ప్రకారం విశాఖ జిల్లానే ఉదాహరణగా తీసుకుంటే 155 షాపులకు మాత్రమే వేలం పిలిచినట్లు అబ్కారీ శాఖ (ప్రభుత్వ అధికారులు) వెల్లడించారు. ఆచరణలో వందల సంఖ్యలో షాపులు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశాఖ జిల్లాలో జెర్రిపోతులపాలెం, ఆనందపురం, అనకాపల్లిలో మద్యం స్టాక్ పాయింట్లు అంటే డిపోలున్నాయి. విజయనగరం జిల్లా నెలిమర్లలో ఒక డిపో ఉంది. ఒక డిపో కింద కచ్చితంగా 80 వరకు షాపులు, 30 నుంచి 40 బార్‌లు ఉండాల్సిందేనని సంబంధిత ప్రతినిధులు చెబుతున్నారు. కొన్ని డిపోలకు 100 కూడా షాపులుండే అవకాశం ఉంది. ఈ లెక్కన విశాఖ జిల్లాలోనే 3 డిపోల పరిధిలో భవిష్యత్తులో అనధికారికంగా లేదా సర్కారీ ప్రోద్బలంతో కొన్ని షాపులు వచ్చే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. అంటే షాపులే 300కు పైగా ఉంటే బెల్టు షాపులు గ్రామీణ, పట్టణ శివార్లలో వేల సంఖ్యలో వస్తే మద్యానికి అడ్డేముంది. ఒక డిపోకు అన్ని బ్రాండ్‌లు కలిపి వేల సంఖ్యలో మద్యం సరుకు రోజూ వస్తుంది. వేలంలో షాపులు పాడుకున్న యజమానులు డిపోల వద్దకు వచ్చి చలానా కట్టి మద్యం తీసుకెళ్లాల్సి ఉంటుంది. విశాఖ జిల్లాలో డిస్టిలరీ సెంటర్ ఒకటి తాళ్లపాలెం కొల్లూరుపాలెం వద్ద 'చీప్ లిక్కర్' తయారీ కేంద్రం ఉంది. ఇక్కడకు సైతం భారీ సంఖ్యలో యజమానులు వెళతారు.

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అధ్యక్షతన జడ్పీ సమావేశ మందిరంలో గురువారం జరగనుందని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి.నారాయణమూర్తి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సర్వసభ్య సమావేశం ఉదయం 10.30 గంటల నుంచి కొనసాగుతుందని, సభ్యులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు.

విఆర్ఎస్ పేరిట ఉక్కు ఉద్యోగుల్ని తొలగించే కుట్రలు ఆపాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విఆర్ఎస్ సర్వే, విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికులు, ఆఫీసర్ల తగ్గింపు కుట్రలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ హ్యూమన్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్ పాలసీల నిబంధనలు విభాగం డిజిఎం ద్వారా మంగళవారం 10/24 సర్కులర్‌ను విడుదల చేయించిందని తెలిపారు. ఎంప్లాయ్ పోర్టల్ సపోర్ట్ సిస్టం (ఇపిఎస్ఎస్)లో విఆర్ఎస్ కోసం తమ సన్నద్ధతను స్టీల్ ప్లాంటు ఆఫీసర్లు, పర్మినెంట్ కార్మికులు ఈ నెల 29వ తేదీ లోపు తెలియజేయాలని పేర్కొన్నారని తెలిపారు. కనీసం 15 సంవత్సరాల సర్వీసు 45 సంవత్సరాలు వయసు నిబంధనగా ఉందని, ఇది ఉద్యోగులను కుదించే కుట్ర అని వివరించారు. ఒకవైపు స్టీల్ ప్లాంట్‌ను అభివృద్ధి బాట పట్టిస్తామని, నవంబర్ నుంచి రెండవ బ్లాస్ట్ ఫర్నేస్‌ను నడిపించే పనులు ప్రారంభిస్తామని ప్రకటనలు చేస్తూ, రెండో వైపు ప్లాంట్ ను నడపడానికి కావలసిన ఆఫీసర్లను, పర్మినెంట్ కార్మికులను తగ్గించడానికి పూనుకోవడం ప్లాంట్‌ను కష్టాల్లోకి నెట్టడమేనని పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ లాభాల బాట పట్టాలంటే పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని, దీనికి కనీసం 19 వేల మంది ఆఫీసర్లు, పర్మినెంట్ కార్మికులు అవసరం అని తెలిపారు. నేడు 12700 మంది మాత్రమే ఉన్నారని వివరించారు. ఉద్యోగుల తగ్గింపు ప్రక్రియను వెంటనే విర మించుకోవాలని డిమాండ్ చేశారు.

27 నుంచి బహు భాష నృత్య ఉచిత శిక్షణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లాలోని బాల నృత్య కళాకారులను ప్రోత్సహిస్తూ ఈ నెల 27 నుంచి 2 నెలల పాటు బహుభాషా నృత్యాల్లో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ డైరెక్టర్ ఆర్.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన బాలలకు బహుభాషా నృత్యాలలో గత 20 ఏళ్లు గా ప్రత్యేక శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలిస్తున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ విశాఖ జిల్లాకు చెందిన బాలలకు మల్టీ లింగ్వల్ డ్యాన్సులపై అవగాహన కలిగిస్తూ వారిని ఈ రంగాల్లో నిష్ణాతులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఆదివారమూ విశాఖలోని సీతమ్మధార స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ డాన్స్ శిక్షణ కేంద్రంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏదైనా నృత్యాల్లో ప్రవేశం, అత్యంత ఆసక్తి గల పదహారేళ్ల లోపు బాలలు ఈ శిక్షణా శిబిరానికి అర్హులని పేర్కొన్నారు. రెండు మాసాలు పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన నృత్యాలపై బాలలకు అవగాహన కలిగిస్తూ వారికి నృత్య ప్రదర్శన అవకాశం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విశాఖ జిల్లాకు చెందిన బాలలు ఈ నెల 26వ తేదీ లోపు 8522990123 ఫోన్‌లో సంప్రదించి, పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతిభా వంతులను ఎంపిక చేసి ప్రముఖ కార్యక్రమాలలో ప్రదర్శన అవకాశం కల్పించి బహు భాషా నృత్యల్లో చక్కని గుర్తింపు తీసుకు వస్తామని తెలిపారు.

చోరీకి ప్రయత్నించిన పాత నేరస్తుడు అరెస్ట్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కంచరపాలెం పరిధిలోని ఓ ఆలయంలో పట్టపగలు చోరీకి ప్రయత్నించిన పాత నేరస్తుడు ఎజ్జల నాగరాజు (20)ను అరెస్టు చేసినట్లు బుధవారం కంచరపాలెం పోలీసులు తెలిపారు. క్రైమ్ పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల 16వ తేదీన కైలాసపురంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలోకి గుర్తు తెలియని వ్యక్తి చొరబడి, గుడి వెనుక వైపు తలుపు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు. అక్కడే ఉన్న హుండీ తాళలను విరగగొట్టి తలుపు తెరవడానికి ప్రయత్నించగా, ఇంతలో గుడి వద్ద పనిచేస్తున్న ఓ మహిళ గట్టిగా కేకలు వేయడంతో అక్కడ నుంచి దొంగ పారిపోయాడు. ఈ మేరకు అందిన ఫిర్యాదుతో కంచరపాలెం క్రైమ్ సిఐ నిమ్మకాయల శ్రీనివాసరావు నేతృతంలో బృందాలుగా ఏర్పడి సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అనుమానితులు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు. దీంతో కంచరపాలెం, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ దగ్గర పాత నేరస్తుడు అయిన ఎజ్జల నాగరాజు(20)ను అదుపులోకి తీసుకొని విచారించగా ఆలయంలో చోరీకి ప్రయత్నించినట్టు ఒప్పుకున్నట్టు ఎస్ఐ సుదర్శనరావు తెలిపారు. నాగరాజు బర్మా కాలనీ, మసీద్ జంక్షన్‌లో నివాస ఉంటున్నాడని, మద్యం తాగటానికి డబ్బులు లేక చిన్న, చిన్న స్క్రాప్ దొంగతనాలు, తాళాలు వేసి ఉన్న ఆలయాలలో చోరీలు చేస్తూ జల్సా చేస్తున్నట్టు తెలిపారు. నాగరాజు గోపాలపట్నం సాయిబాబా గుడిలో దొంగతనం కేసులో గత ఏడాది అరెస్ట్ అయ్యాడని, ఇతనిపై పోలీస్ స్టేషన్లో 8 కేసులు ఉన్నట్టు ఎస్ఐ తెలిపారు.

పోలియో పట్ల అప్రమత్తం

డాక్టర్ సాయి సునీల్ కిషోర్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : పోలియో వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మెడికవర్ హాస్పిటల్‌లోని చీఫ్ నియోనాటాలజిస్ట్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ క్లినికల్ హెడ్ డాక్టర్ సాయి సునీల్ కిషోర్ సూచించారు. భారతదేశంలోని మేఘాలయలో ఇటీవల బయటపడిన పోలియో కేసు నేపథ్యంలో ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా ఆయన పలు వివరాలు వెల్లడించారు. పోలియోమైలిటిస్ వల్ల కలిగే నిరంతర ముప్పును గుర్తించడం చాలాఅవసరం అన్నారు. పోలియో, ఒక తీవ్రమైన వైరల్ అంటువ్యాధి అని, ప్రధానంగా ఐదేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. ఇది కోలుకోలేని పక్షవాతం, కొన్ని సందర్భాల్లో మరణానికి దారితీస్తుందని వివరించారు. దశాబ్దాలుగా పురోగతి ఉన్నప్పటికీ, ఈ వ్యాధి ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా మిగిలిపోయిందని, ముఖ్యంగా పోలియో రహిత భారత్ వంటి దేశాలలో ఇది మరలా రాకుండా నివారించడానికి అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇనాక్టివేటెడ్ పోలియో వ్యాక్సిన్ పోలియో వైరస్ వ్యాప్తిని ఆపడానికి నిరూపితమైన సమర్థవంతమైన సాధనమని, 6 వారాలకు వ్యాక్సిన్‌ను ప్రారంభించడం వల్ల పిల్లలు జీవితకాల రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడుతుందని వివరించారు.

ఇంటర్నేషనల్ అంపైర్‌గా శర్మ ఎంపిక

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఎల్ఐసి విశాఖపట్నంలో పనిచేస్తున్న డివిఎస్‌వై శర్మను హర్యానాలోని పంచకులలో జరగనున్న నేషనల్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌కు బ్లూ బాడ్జ్ ఇంటర్నేషనల్ అంపైర్‌గా ఎంపిక చేసినట్లు టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా, విశాఖపట్నం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్‌లో ఆల్ ఇండియా స్పోర్ట్స్ ప్రమోషన్ మెంబర్‌గా ఉన్నారు.

వినియోగదారుల కౌన్సిల్ నేషనల్ చీఫ్ స్పోక్ పర్సన్‌గా ఆల్ఫా కృష్ణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టర్ : జాతీయ వినియోగదారుల కౌన్సిల్ చీఫ్ స్పోక్ పర్సన్‌గా నగరానికి చెందిన వి సన్నీ కృష్ణ (ఆల్ఫా కృష్ణ) నియమితులయ్యారు. జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే సారధ్యంలో వినియోగదారుల హక్కుల కౌన్సిల్ సభ్యుల సమావేశం డాల్ఫిన్ హోటల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫా కృష్ణ నియామకాన్ని ఆయన ప్రకటిస్తూ పత్రం అందజేశారు. అనంతరం డాక్టర్ వికాస్ పాండే మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో జాతీయ వినియోగదారుల కౌన్సిల్ టీమ్స్ ద్వారా వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మోసాల నుంచి వినియోగదారుల న్యాయస్థానాల ద్వారా వారికి సత్వర న్యాయం జరిగేలా తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. ఆల్ఫా కృష్ణ మాట్లాడుతూ, తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు డాక్టర్ వికాస్ పాండే కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వినియోగదారుల హక్కుల కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు, నగర సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P. No. 8/2024

Between:
Sri Akula Srinivasa Rao, S/o. Satyanarayana, resident of D.No. 102-5-437, Block No.5, S.T.B.L.Gated Community, Venkatadri Gardens, Bommuru, Rajamahendravaram Rural, East Godavari District and R.J.C.J.C.

...Petitinoer

AND

Vanemreddi Shyam Phani & Others

...Respondents

R-13: Siddabathula Sudhakar, S/o. Nageswara Rao, male, Hindu, aged 40 years, Business, resident of D.No. 4-74, Vamavaram (V), S.Rayavaram (M) and Anakapalli District and Yelamanchili J.C.J.C.

13th...*Respondent*

పై నెంబరు పిటిషన్‌లో 13వ, రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 05-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 23-10-2024

ఎ.సునీల్
అడ్వకేట్, రాజమండ్రి

IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

I.A.170/2024 IN O.S.1038/2017

Between:
Canara Bank (Formerly-Syndicate Bank), Mangalapalem Branch, Rep. by its Branch Manager and authorized Signatory, Polamarasetty Siva Santosh Kumar

...Petitioner/Plaintiff

And:
M/s Ananya Garments, Rep. by its Proprietrix Smt. Penumarthi Varalakshmi & another

...Respondents/Defendants

To:
Respondent/Defendant No.1
M/s Ananya Garments, a proprietary concern, Rep. by its Proprietrix, Smt. Penumarthi Varalakshmi, W/o P. Sarva Rao, Hindu, aged about 46 years, residing situated at D.No.1-47-1/1, MIG-22, Sector-I, Near Teja Apartments, M.V.P. Colony, Visakhapatnam.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Whereas, the petitioner/plaintiff hereinabove filed the aforesaid I.A. & suit against you seeking recovery of money due from you and for other reliefs. Whereas it is found to the satisfaction of the honourable court that you i.e., the 1st respondent/ defendant have been evading receipt of notice/summons in the above I.A., consistently. The above mentioned 1st respondent/ defendant is therefore hereby directed to appear before the Honourable Principal Senior Civil Judge court, Visakhapatnam either in person or through an Advocate or duly Authorized agent, in support of your defence to show cause on **22.11.2024** at 10.30 AM (Forenoon) as to why reliefs prayed for should not be granted. Take notice that in case of default to appear before the Honourable Principal Senior Civil judge court, Visakhapatnam, on **22.11.2024**, the application in I.A. 170/2024 and suit will be heard and determined in your absence.

By the order of the Honourable Court

V. SATISH, Advocate
#4-57-2/1, LIG-55, Lawsons Bay Colony,
Visakhapatnam, Ph: 98485 18385

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు తొలగింపు

ఆక్రమిత స్థలాలను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని జట్లమ్ముకొండలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని బుధవారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తహశీల్దార్ శ్యాంప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఆనందపురం సర్వే నెంబరు 276లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా సైనికబోర్డు, ఎక్స్ఛేంజ్ కార్యాలయానికి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైంది. దీనిపై గతంలో అనేకసార్లు ఆక్రమణదారులకు నోటీసులు పంపినా స్పందించలేదనితెలిపారు. రెవెన్యూ నోటీసులకు ఆక్రమణదారుల నుంచి ఎటువంటి స్పందన లేదనే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్ ఆదేశాలతో బుధవారం పోలీసు భద్రతతో సంఘటన స్థలికి చేరుకుని ఆక్రమణలను తొలగించి, భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు.
ఈ సందర్భంగా తహశీల్దార్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వ స్థలానికి హద్దులు వేసి, పూర్తిస్థాయి గోడను నిర్మిస్తామన్నారు.

కల్యాణ మండప స్థలం దురాక్రమణ

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని రామవరం పంచాయతీ జీవన్ అగ్రహారంలో సర్వేనెంబర్1లో కల్యాణ మండపానికి కేటాయించిన ప్రభుత్వస్థలం ఆక్రమణలపై గ్రామస్తులు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. గంగసాని అగ్రహారం సర్వే నెంబరు ఒకటిలో కల్యాణమండపం, ఇతర ప్రజా అవసరాల కోసం 10 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించగా, ఆ స్థలంపై కొంతమంది కన్ను పడి, ఆక్రమణకు పూనుకున్నారని ఆరోపించారు. కల్యాణమండప స్థలంలో గృహ నిర్మాణాలు చేపడుతున్నారని, అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు నివారించి, కల్యాణ మండపానికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని కోరారు.

రేపు తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- సీతమ్మధార: జివిఎంసి 3వ జోన్, 24, 26 వార్డుల పరిధిలోని పలు ప్రాంతాలలో ఈనెల 25న శుక్రవారం తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జివిఎంసి మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు టివిఎల్.సుధాకర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. జివిఎంసి సీతమ్మధార టిపిటి కాలనీ ప్రాంతంలో 400ఎంఎం మంచినీటి సరఫరా పైపులైను మరమ్మతులకు గురైనందున శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తాగునీటికి అంతరాయం కలుగుతుందన్నారు. మూడవ జోన్ 24వ వార్డు పరిధిలో టిపిటి.కాలనీ, పిఅండ్‌టి కాలనీ, నక్కవానిపాలెం, గాంధీనగర్, చైతన్యనగర్, క్రాంతినగర్, శారద స్కూలు ప్రాంతం, అలాగే 26వ వార్డు రామకృష్ణనగర్, లలితానగర్, శంకరమఠం మెయిన్ రోడ్, చిన్నూరు, మంగళవీధి తదితర ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం కలుగుతుందన్నారు. అత్యవసరమైన ప్రదేశాలలో తాగునీటికి అసౌకర్యం కలగకుండా ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తామన్నారు.

'ఆదర్శ' విద్యార్థుల చారిత్రక సందర్శన

ప్రజాశక్తి -పెందుర్తి: స్థానిక ఆదర్శ కాలేజీ బిఎ విద్యార్థులు హిస్టరీ లెక్చరర్ డి. సింహాచలం ఆధ్వర్యంలో ప్రాచీన బౌద్ధ క్షేత్రం తొట్లకొండను బుధవారం సందర్శించారని ప్రిన్సిపల్ ఎన్.ఇ. ఫ్లోరా తెలిపారు. భారతదేశ వారసత్వ సంపద, సంస్కృతికి ప్రతిరూపాలుగా ఉన్న బౌద్ధ స్థూపాలు, ఆరామాలు తిలకించగా, వాటి గురించి విద్యార్థులకు హిస్టరీ లెక్చరర్ సింహాచలం వివరించారు.
విద్యార్థులు ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా క్షేత్ర పరిశీలనకు తొట్లకొండ చారిత్రక ప్రదేశాన్ని సందర్శించి, ఎన్నో విషయాలు తెలుసుకున్నారన్నారు. క్షేత్ర పర్యటనకు వెళ్లిన విద్యార్థులు, అధ్యాపకులను ఆదర్శ డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ టి. థియోఫిలస్ అభినందించారు.

డ్రోన్ హ్యాకథాన్‌లో 'గీతం'కు అవార్డు

ప్రజాశక్తి- మాధవధార: అంతర్జాతీయ స్థాయిలో అమరావతిలో నిర్వహించిన డ్రోన్ సదస్సులో భాగంగా జరిగిన హ్యాకథాన్ పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వితీయ స్థానంలో నిలిచి నగదు బహుమతితో పాటు అవార్డును గెలుచుకుంది. దాదాపు 550 జట్లతో పోటీ పడి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ జట్టు రెండోస్థానంలో నిలిచింది.
గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సెంటర్ ఫర్ అటానమస్ సిస్టమ్స్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో తయారైన డ్రోన్ టెక్నాలజీని అమరావతి పోటీలలో ప్రదర్శించినట్లు సెంటర్ డైరక్టర్ ప్రొఫెసర్ పి.భరణి చంద్ర –కుమార్ వెల్లడించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు కె.జోష్నా, టి.మేఘన, ఇఇసిఇ విభాగం ఆఖరి సంవత్సరం విద్యార్థి సి.సాయిరామ్‌లతో కూడిన బృందం ఈ పోటీలకు అవసరమైన డ్రోన్ టెక్నాలజిని రూపొందించిందన్నారు. డ్రోన్‌కు బిగించిన కెమెరా కృత్రిమ మేధ సహాయంతో పనిచేస్తూ, భద్రత వలయంలోకి అపరిచిత వ్యక్తులు, వాహనాలు ప్రవేశిస్తే వెంటనే భద్రత అధికారులను అప్రమత్తం చేస్తుందని,భద్రత విభాగాలకు ఉపయుక్తంగా ఉంటుందని|ప్రొఫెసర్ పి.భరణి చంద్రకుమార్ తెలిపారు వెల్లడించారు.ఉగ్రవాదులు, అపరిచిత వ్యక్తులు ఆయుధాలతో దాడులకు దిగే కదలికలను సహితం గుర్తించి సమాచారం అందిస్తుందనివివరించారు. డ్రోన్ సదస్సులో తమ సాంకేతిక పరిజ్ఞానం అవార్డ్ అందుకోవడంపై విజేతలను గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు బుధవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

సిఎం చంద్రబాబు నుంచి అవార్డు స్వీకరిస్తున్న గీతం ప్రతినిధులు

గీతం సెంటర్ ఫర్ అటానమస్ సిస్టమ్స్ ప్రాజెక్టులు

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సెంటర్ ఫర్ అటానమస్ సిస్టమ్స్ అధ్యయన కేంద్రం పలు నూతన ప్రాజెక్టులపై దృష్టి సారించిందని డైరక్టర్ ప్రొఫెసర్ పి.భరణి చంద్రకుమార్ తెలిపారు.భారత నౌకాదళానికి కృత్రిమ మేధతో వ్యక్తులు ముఖ గుర్తింపు ద్వారా వారి సమాచారాన్ని అందించే సాంకేతిక పరిజ్ఞానం రూపొందించామన్నారు. ప్రస్తుత ప్రాజెక్టులలో భాగంగా సముద్ర గర్భంలో వాతావరణాన్ని, జీవరాశుల పరిస్థితులను తెలుసుకునే అండర్ వాటర్ డ్రోన్‌లు, అత్యవసర సమయాలలో మందులను చేరవేసే డ్రోన్‌లు, బహిరంగ ప్రదేశాలలో భద్రత చర్యలను పర్యవేక్షించే ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే అటానమస్ డ్రోన్‌లు, వ్యవసాయ రంగంలో పొలాలలో పంటలపై ఎరువుల పిచికారి, సేద్యపు భూముల ప్రమాణాలు గుర్తించే డ్రోన్‌ల తయారీపై తాము అధ్యయనాలు జరుపుతున్నామని వివరించారు.

మెదడులో ఉబ్బిన రక్తనాళానికి అధునాతన చికిత్స

ప్రజాశక్తి-గాజువాక : మెదడు రక్తనాళాలు ఉబ్బడం (ఎన్యురిజం) అనేది తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతున్న 64 ఏళ్ల మహిళకు విశాఖపట్నం, శీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి వైద్యులు ట్రెన్జా పరికరంతో అత్యాధునిక పద్ధతిలో చికిత్స చేసి నయం చేశారు.. దీనికి సంబంధించిన వివరాలను ఆస్పత్రి కన్సల్టెంట్ న్యూరో అండ్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్ పోతుల తెలిపారు.
విజయనగరానికి చెందిన 64 ఏళ్ల మహిళ తీవ్రమైన తలనొప్పి, కుడివైపు చేతులు, కాళ్ళ తిమ్మిరెక్కడం లాంటి సమస్యలతో కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో చేరింది. ఆమెకు ఎంఆర్ఐ, డిజిటల్ సబ్‌ట్రాక్షన్ యాంజియోగ్రఫీ (డీఎస్ఏ) లాంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా మెదడులోని రక్తనాళాలు ఉబ్బినట్లు గుర్తించి,

వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ వెంకటేష్

అత్యాధునికమైన ట్రెన్జా అనే పరికరంతో 'ఇంట్రాసాక్యులర్ ఫ్లో డైవర్షన్' పద్ధతి ఉపయోగించి, దాదాపు రెండు గంటలపాటు ఆపరేషన్ చేశారు. ఈ ప్రొసీజర్‌లో తొడ దగ్గర రక్తనాళాలను పంక్చర్ చేయడం ద్వారా ఒక మైక్రో ట్యూబును లోపలకు పంపించారు. ఉబ్బు వైపు రక్త సరఫరా రాకుండా, ప్రధాన రక్తనాళాల వైపు రక్త ప్రవాహాన్ని వెళ్లేలా ట్రెన్జా పరికరంతో చికిత్స చేశారు. దీంతో ఉబ్బు తగ్గి, సమస్య తీరిపోయింది.అయితే, ట్రెన్జా పరికరాన్ని ఉపయోగించి రక్తప్రవాహాన్ని దారి మళ్లించడం అనేది చాలా సురక్షితమైన, కచ్చితమైన ప్రక్రియ అని, సంక్లిష్టమైన సమస్యలను ఇది సమర్థంగా పరిష్కరిస్తుం దన్నారు. చికిత్స విజయవంతం కావడంతో రోగి సమస్య తీరడంతో, మూడురోజుల్లోనే ఆమెను డిశ్చార్జి చేశారు.

దేవాలయాల నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి -ఆనందపురం: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో టిటిడి నిధులతో చేపడుతున్న మండలంలోని పలు దేవాలయాల నిర్మాణ పనులను బుధవారం సింహాచలం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. మండలంలోని 8 గ్రామాలలో దేవాలయాల నిర్మాణాలకు తిరుమల తిరుపతి దేవస్థానం రూ. 10 లక్షలు చొప్పున మంజూరుచేశారు. ఆయా పనుల పురోగతిని సింహాచలం దేవస్థానం ఇఇ శ్రీనివాస రాజు ఆదేశాల మేరకు ఎఇలు వై.అప్పారావు, జి.నవీన్, ఎం.అజయ్ మండలంలోని పలు గ్రామాల్లో దేవాలయాలను పరిశీలించారు.
టిడిపి శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఎర్రవానిపాలెం దుర్గాదేవి దేవాలయం, గొరింట పరదేశం దేవాలయం, అరిగిమెరక అభయాంజనేయస్వామి దేవాలయం, సియాద్రిమెరక

దేవాలయాలను పరిశీలిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు

భూలోకమాంబ దేవాలయం, కనమాం రామాలయం, గొంతునవానిపాలెం దుర్గాదేవి దేవాలయం, నీళ్ల కుండీలలోని రామాలయం నిర్మాణ పనులు జరుగుతుండగా, వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కణమాంలో గ్రామ నాయకులు పినిశెట్టి సింహాచలం నాయుడు , సర్పంచ్ ఆబోతు అప్పలరాము దేవాలయాల స్థితిగతులను అధికారులకు వివరించారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న శాస్త్రి

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఎండిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శాస్త్రి బుధవారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పథకం అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ జయప్రద, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, సిఆర్‌పి దయాళ్ పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

కారు ఢీకొని ఐటిబిపి ఉద్యోగికి గాయాలు

ప్రజాశక్తి-ఆనందపురం :మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో కారు ఢీకొని ఐటిబిపి ఉద్యోగి చింతపల్లి లోవరాజును తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల తెలిపిన వివరాలివి. ఐటిబిపిలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చింతపల్లి లోవరాజు, మంగళవారం రాత్రి విధుల అనంతరం వేములవలసలోని తన నివాసానికి బయలుదేరి వస్తుండగా ఆనందపురం విద్యుత్ కార్యాలయం సమీపంలో స్కూటీపై వస్తున్న లోవరాజును ఆనందపురం నుండి పెందుర్తి వైపు వస్తున్న కారు వెనక నుండి ఢీకొంది. ఈ ఘటనలో లోవరాజు తలపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్‌కు తరలించారు.లోవరాజు భార్య పల్లవి ఫిర్యాదు మేరకు సిఐ చింతపల్లి వాసునాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ పందిరి శివ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్కీమ్‌లు, లక్కీడ్రా పేరిట మోసం

- దంపతులపై కేసు నమోదు

ప్రజాశక్తి -భీమునిపట్నం : వివిధ రకాల స్కీమ్‌లు, లక్కీడ్రాల పేరిట రూ1.35కోట్ల మేర మోసగించిన తగరపువలసకు చెందిన దంపతులు వి .రోజా, శ్రీనివాసరావులపై భీమిలి పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. సిఐ బొడ్డేపల్లి సుధాకర్ కథనం ప్రకారం, స్కీమ్‌లు, లక్కీడ్రా ం వేస్తామని, అధిక వడ్డీలు ఇస్తామని నమ్మబలికి భీమిలి మండలం చిప్పాడ గ్రామం చంద్రరావు వీధికి చెందిన పలువురు నుంచి మూడేళ్ల క్రితం రూ.కోటి 35 లక్షల 80 వేలు వసూలు చేసారు. అడిగిన ప్రతిసారి అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. దీంతో చిప్పాడ గ్రామానికి చెందిన కొనస సత్య వతి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్కీమ్‌ల పేరుతో మోసగించిన దంపతులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుధాకర్ తెలిపారు.

పలు కాలనీల్లో పోలీసుల కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి - ఆరిలోవ : నేర రహిత నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో సిపి శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు ద్వారక ఎసిపి రాంబాబు ఆధ్వర్యంలో ఆరిలోవ పోలీసులు నగర శివారు ప్రాంతాల్లో పలు కాలనీల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. 13వ వార్డు , ఫైనాపిల్ కాలనీ జెఎన్ఎన్‌యుఆర్ఎం గృహ సముదాయం, ఎస్ఎస్ఎన్ నగర్, రామకృష్ణాపురం ప్రాంతాల్లో ఎసిపి రాంబాబు, ఆరిలోవ సిఐ మల్లేశ్వరరావు, ఎస్ఐ కృష్ణ, సుమారు 40 మంది పోలీసు సిబ్బందితో బుధవారం తెల్లవారుజామున 4.30 గంటల నుంచి 8 గంటల వరకు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీల్లో నివాసాల ముందు పార్కు చేసిన వాహనాల రికార్డులను తనిఖీ చేసారు. సరైన రికార్డులు లేని 14 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎసిపి రాంబాబు మాట్లాడుతూ. సీజ్ చేసిన వాహనాల పత్రాలను చూపిస్తే తిరిగి అప్పగిస్తామన్నారు. యువత తప్పు మార్గంలో నడవకుండా, తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

మంచినీటి బోరు ప్రారంభం

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి ఆరోవార్డు గాయత్రినగర్‌లో మంచినీటి బోరును వార్డు టిడిపి అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ ప్రజలు దాహం తీర్చడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కూటమి నాయకులు జనసేన అధ్యక్షులు సంతోష్ నాయుడు, జిల్లా యువత ఉపాధ్యక్షుడు గారె గురునాథ్, బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ, బూత్ కన్వీనర్లు, కంచర్ల దేవుళ్ళు, షేక్ సుభాని పాల్గొన్నారు.

బోరు ప్రారంభిస్తున్న శ్రీనివాస్

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -భీమునిపట్నం : చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల దృష్ట్యా ఈ నెల 25న శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జివిఎంసి రెండో వార్డు చిల్లపేట, జీరుపేట, ఉళ్ల పేట, సంగివలస, నమ్మివాని పేట, ఇడ దాసరిపేట తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపిఈపిడిసిఎల్ మూడవ జోన్ ఆపరేషన్స్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.

స్నేహపూర్వకంగా సేవలు అందించండి

జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి-ఆనందపురం: ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించేలా ఇబ్బంది పెట్టకుండా స్నేహపూర్వక వాతావరణంలో వారి సమస్యలను పరిష్కరించి, సేవలం దించాలని రెవెన్యూ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా, నిజాయితీగా పనిచేయాలని హితవు పలికారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భీమిలి రెవెన్యూ డివిజన్ సదస్సులో జాయింట్ కలెక్టర్ కె.మయూర్‌అశోక్‌తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి పరిస్థితులపై పూర్తిగా అవగాహన పెంచుకొని విధులు నిర్వర్తించాలన్నారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి, వాటి పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణలో లోపభూయిష్టం, సమస్యలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. తద్వారా భవిష్యత్తులో పారిశ్రామిక వేత్తలు, ఐటీ పరిశ్రమల నిర్వాహకులు ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తి కనబరుస్తారన్నారు. విశాఖపట్టణం మహా నగరానికి ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ సిబ్బంది పని చేయాలని సూచించారు. నిబద్ధతతో పనిచేస్తే ఆశించిన ఫలితాలు సాధ్యమన్నారు. ప్రజలకు అత్యంత సులభతరమైన రీతిలో సేవలందించాల్సిన కనీస బాధ్యత విఆర్ఎ నుంచి కలెక్టర్ వరకు ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు.

భీమిలి డివిజన్ రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

తప్పు చేసినా, నిర్లక్ష్యం చేసినా ఉపేక్షించం

కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల జారీ, మ్యుటేషన్ ప్రక్రియ, పట్టాదారు పాసుపుస్తకాల జారీలో అవకతవకలకు పాల్పడరాదని, అలా ఎవరైనా చేస్తే ఉపేక్షించబోనని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ రెవెన్యూ సిబ్బందిని హెచ్చరించారు. రెవెన్యూ పరమైన అంశాల్లో ఏదైనా తప్పు జరిగితే తక్షణమే స్పందించాలని, అడ్డు చెప్పాలని, నివేదించాలని సూచించారు. తప్పు చేసినా, సమర్థించినా కఠిన చర్యలు తప్పవన్నారు.

ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. సమావేశంలో రీ సర్వే, మ్యుటేషన్ ప్రక్రియ, వివిధ సర్టిఫికెట్ల జారీ, భూముల ఫ్రీహోల్డ్, ప్రభుత్వ భూముల పరిరక్షణ, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, డి.నోటిఫికేషన్, ప్రజా సమస్యలపై స్పందన, క్షేత్రస్థాయి రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై మాట్లాడారు. సమావేశంలో డిఆర్ఓ కె.మోహన్‌కుమార్, భీమిలి ఆర్‌డిఒ సంగీత్‌మాధుర్, తహశీల్దార్లు పేర్ల శ్యాంప్రసాద్, పి రామారావు,పాల్‌కిరణ్, ఎం.రమేష్, డిటిలు చేతన్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి శ్రీనివాసరావు, త్రినాథ్, రాజేష్, పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పంచగ్రామాల భూసమస్యపై వినతి

ఎంపీ శ్రీభరత్‌కు వినతిపత్రం అందజేస్తున్న కృష్ణంరాజు

ప్రజాశక్తి-పెందుర్తి :పంచగ్రామాల భూ సమస్య పరిష్కరించాలని కోరుతూ సమైక్య ప్రజా, రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంచగ్రామాల కాలనీ అసోసియేషన్లు, పంచ గ్రామాల భూముల కమిటీ ప్రతినిధులు బుధవారం విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎంపీ శ్రీభరత్ స్పందిస్తూ, పంచ గ్రామాల భూసమస్యపై విజయవాడలో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశాలు జరిగాయని, ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని మరోమారు తీసుకెళ్లినందున త్వరలో ఈ సమస్యకు పరిష్కారమౌతుందన్నారు. దీనిపై జిల్లా కలెక్టరేట్‌లో సమావేశం ఉందన్నారు. కార్యక్రమంలో సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం కార్యదర్శి టివి.కృష్ణంరాజు, ఉపాధ్యక్షులు విబిఎన్ ప్రతాప్, బి శంకరరావు ,హనుమంతరావు, జివి కృష్ణారావు, రాము ,విజయకుమార్ పాల్గొన్నారు.

28న భెల్ కార్మికులకు బోనస్

ప్రజాశక్తి -గాజువాక : ఈనెల 28న భెల్ కార్మికులకు బోనస్ చెల్లించనున్నట్లు, ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకులు సిహెచ్.సీతమ్మ నాయుడు, కె.విజయ్ కుమార్, వి.బాబూరావు, ఎస్ జగన్నాధరావు, నారపు రెడ్డి, అల్లు అప్పారావు బుధవారం ప్రకటనలో తెలిపారు. న్యూఢిల్లీ అశోక హోటల్‌లో భెల్ కార్పొరేట్ స్వత యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాల నేతలతో జరిగిన చర్చల్లో ఈ మేరకు ఒప్పందం కుదిరింది. ఈచర్చల్లో భెల్ జెఎన్‌సి చైర్మన్, ఇంటక్ ఆల్ ఇండియా అధ్యక్షులు జి సంజీవరెడ్డి, జెఎన్‌సి సభ్యులు, సిఐటియు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, ఇతర కార్మిక సంఘాల జాతీయ నాయకులు పాల్గొన్నారు.. ప్రతి కార్మికుడికి రూ.25 బోనస్‌ను 28న ఖాతాల్లో జమ చేయనునన్నట్లు వెల్లడించారు.

అంతర్జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపిక

ఎంపికైన వైద్యవిద్యార్థులతో కాలేజీ ప్రిన్సిపల్

ప్రజాశక్తి -తగరపువలస : డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి తైక్వాండో ట్రయల్స్ పోటీలు బుధవారం స్థానిక సంగివలస ఎన్‌ఆర్‌ఐ వైద్యకళాశాల క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభచూపిన క్రీడాకారులు, వచ్చేనెల 11 నుంచి 15 వరకు పంజాబ్, అమృత్‌సర్, గురునానక్ దేవ్ యూనివర్శిటీ క్రీడా మైదానంలో జరుగు అంతర్జాతీయ అంతర్ విశ్వవిద్యాలయం తైక్వాండో పోటీల్లో పాల్గొంటారు. కాగా ఈ పోటీలకు ఎంపికైన వారిలో ప్రభుత్వ సిద్ధార్థ కళాశాలకు చెందిన పి ఖ్యాతి నేహ (బిడిఎస్), వి ప్రియ (హెచ్‌ఎంసి , గుడివాడ), ఎంబిఎస్ నెహిత రెడ్డి (ఎంబిబిఎస్, ఎన్‌ఆర్‌ఐ ఐఎం ఎస్) ఉన్నట్లు ఫిజికల్ డైరెక్టర్ గున్నాజీ తెలిపారు. ఎంపికైన వైద్య విద్యార్థులను ఎన్‌ఆర్‌ఐ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివి సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివప్రసాద్, ఎఒ పి.శివప్రసాద్ అభినందించారు

దీక్షాపరులకు నిత్యాన్నదానం

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని మద్ది ధర్మశాస్త సేవా పీఠంలో వివిధ మాలధారణలు వేసిన దీక్షాపరులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. బుధవారం నుంచి డిసెంబర్ మూడో తేదీ వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం వివిధ దీక్షల మాలాధారణ చేసిన భక్తులకు పీఠం అన్నదానం సమకూర్చుతామని స్వామి కె.రాంబాబు తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యలపై వినతి


ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ ప్రతినిధులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ మండల కమిటీ ప్రతినిధులు బుధవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఒ ఎం.శివరాణికి వినతిపత్రం అందజేశారు. జివిఎంసి ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులందరికీ అర్హత కలిగిన ఆర్జిత సెలవులను సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని కోరారు. సాధారణ, చైల్డ్‌కేర్, మెడికల్ లీవ్‌ల మంజూరుకు సహకరించాలని కోరారు ఉపాధ్యాయుల సమస్యలపై ప్రతి నెలలో ఏదో ఒక రోజు అన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల కమిటీ నూతన ప్రతినిధులను పరిచయం చేశారు.

యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిహెచ్‌వి సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లచ్చుబుగత శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు జి సత్యనారాయణ, కోశాధికారి ఎ.శ్రీనివాసరావు, జిల్లా గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, కౌన్సిల్ సభ్యులు యు.రాంబాబు, టి రాజు, ఎస్ రమణ, పి సంతోష్ ఉన్నారు.

బాక్సింగ్ పంచ్‌లో ప్రపంచ రికార్డు

అవార్డుతో పెదిరెడ్ల కనకారావు

ప్రజాశక్తి -మధురవాడ : డ్రాగన్ ఫిట్‌నెస్ సెంటర్ ప్రధాన శిక్షకుడు పెదిరెడ్ల కనకారావు మార్షల్ ఆర్ట్స్ విభాగంలో ఓ అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో ఇప్పటివరకు ఎవరూ చేయని విధంగా కేవలం 30 సెకండ్లలో బాక్సింగ్ గ్లౌజులు ఉపయోగించి, 184 పూర్తిస్థాయి పంచ్‌లు సంధించి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. ఆగస్టు 13న ఈఫీట్‌ను సాధించి, సంబంధిత ఫొటోలు, వీడియోలను ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపించగా, వారు పరిశీలించి, గతంలో ఎవరూ పేరున ఈ రికార్డు లేకపోవడంతో పెదిరెడ్ల కనకారావు పేరున రికార్డును నమోదు చేశారు. ఈమేరకు మెడల్, సర్టిఫికెట్, ట్రోఫీని కనకారావుకు పంపించారు. ఈ సందర్భంగా కనకారావు మాట్లాడుతూ కఠోర సాధన తనను ఈ లక్ష్యం వైపు నడిపించిందన్నారు. ఈ ఘనత సాధించిన కనకారావును పలువురు అభినందించారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

లోకేష్‌కు సాయం అందజేస్తున్న ఎన్ఎస్‌సిబిఐ ప్రతినిధులు

రూ.1.10లక్షలు అందజేసిన ఎన్ఎస్‌సిబిఐప్రతినిధులు

ప్రజాశక్తి -భీమునిపట్నం :ఎపి సమగ్రశిక్ష ఆధ్వర్యంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసీయ విద్యాలయాలను (హాస్టల్స్, స్కూల్స్) నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసి రాష్ట్ర స్థాయిలో యూనియన్ ఏర్పాటు చేసుకున్నట్లు అధ్యక్షులు రఘుబాబు తెలిపారు. విజయవాడ వరద బాధితులకు ఎన్ఎస్‌సిబిఐ విద్యాలయాల నిర్వాహకులు ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.1.10లక్షలను డీడీ రూపంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రఘుబాబు, కార్యదర్శి బి మంగపతిరావు, ఉపాధ్యక్షులు ఎం రాజబాబు, కోశాధికారి కృష్ణమూర్తి పాల్గొన్నారు

విశాఖ డిఫెన్స్ అకాడమీ రూ.50వేలు సాయం

గాజువాక : విజయవాడ వరద బాధితులకు సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి విశాఖ డిఫెన్స్ అకాడమీ, జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం రూ.50 వేల ఆర్థిక సహాయం చేసింది. బుధవారం సాయం చెక్కును గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు అందజేశారు. అకాడమీయాజమాన్యం, ఉద్యోగస్తులు, విద్యార్థులు ఈ విరాళాన్ని సమకూర్చారని కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ, బి శ్రీనివాసరావు తెలిపారు.

ఎమ్మెల్యే పల్లాకు చెక్కును అందజేస్తున్న ప్రిన్సిపల్ కృష్ణ

శ్మశానవాటికలు లేక ఇక్కట్లు

వినతిపత్రం అందజేస్తున్న రాము

ప్రజాశక్తి- పెందుర్తి :మండలంలోని చిన్నముసిడివాడ, వుడా కాలనీ, మరో పది కాలనీల పరిధిలో శ్మశానవాటిక లేకపోవడంతో అంత్యక్రియలకు స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ విన్నకోట రాము ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్‌తోపాటు స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రాలను అందజేసి, ఆయా కాలనీలకు శ్మశానవాటిక సౌకర్యం కల్పించాలని కోరారు. స్థానికులు ఎంవిఆర్ పాత్రుడు, కె.వి.ప్రసాదరావు, పి.గోవిందరావు, కృష్ణారావు పాల్గొన్నారు

ఇండియా-ఏ జట్టులో నితీష్, రికీ బుయ్

- అభినందనలు తెలిపిన ఎసిఎ కార్యదర్శి సతీష్‌బాబు

నితీష్‌కుమార్, రికీ బుయ్

ప్రజాశక్తి -మధురవాడ : ఆస్ట్రేలియాలో పర్యటించే భారత్-ఎ జట్టులో ఆంధ్రాకు చెందిన యువ క్రికెటర్లు కె.నితీష్‌కుమార్‌రెడ్డి, రికీ భుయ్‌లకు చోటు దక్కడంపై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) కార్యదర్శి సానా సతీష్‌బాబు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. 15 మంది సభ్యులతో కూడిన ఇండియా-ఎ జట్టును బిసిసిఐ ప్రకటించగా, దానిలో వీరు చోటు దక్కించుకున్నారు. భారత్-ఎ జట్టు ఆస్ట్రేలియా -ఎ జట్టుతో రెండు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడుతుంది. తర్వాత పెర్త్‌లో టీమిండియా ఆటగాళ్లతో కలిసి అంతర్గత ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనున్నారు.

ఐనాడలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని ఐనాడ గ్రామపంచాయతీలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ కె.ఆనందరావు ఆధ్వర్యంలో రెవెన్యూ బృందం పాల్గొని, రెవెన్యూ, భూసమస్యలపై అర్జీలు స్వీకరించగా, 30 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ ఆనందరావు తెలిపారు. సమగ్ర భూరీసర్వే, ఇతరత్రా భూసమస్యలపై రైతులు దరఖాసు చేసుకోవచ్చని, పరిశీలించి, పరిష్కరిస్తామన్నారు.

స్కూల్ శానిటేషన్, ఎండిఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి - అనకాపల్లి :మధ్యాహ్నం భోజన కార్మికులు, స్కూల్ శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం డీఈవో కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి వరలక్ష్మి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధిక సంఖ్యలో కార్మికులను తొలగిస్తూ, తమకు నచ్చిన వాళ్ళని వేసుకోవడానికి స్థానిక టిడిపి నాయకులు, స్కూల్ కమిటీ ఛైర్మన్లు డిఈఓ మీద, స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. కొన్ని చోట్ల బలవంతంగా మార్పులు చేస్తున్నారన్నారు. మరో వైపు ప్రభుత్వం జీవోలు పేరుతో కార్మికులను కుదిస్తూ పనిభారాన్ని విపరీతంగా పెంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హైస్కూల్లో 300 మంది విద్యార్థులకు ఒకే శానిటేషన్ వర్కరు పని చేయాలని జీవో ఇచ్చారని, అంతమందికి చెందిన బాత్ రూమ్స్, పాఠశాల పరిసరాలను ఒకరు ఎలా శుభ్రం చేస్తారని ప్రశ్నించారు. అలాగే గత ఏప్రిల్ నుండి ఇద్దరు కార్మికులకు రావలసిన వేతనాన్ని ఒకరికి ఇచ్చి, దానిని ఇద్దరు పంచుకోమని చెప్పడం దుర్మార్గమన్నారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు కూడా ఒకరికి ఇచ్చే రూ.3వేలు వేతనం ఇద్దరు పంచుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 20 సంవత్సరాలుగా ఇదే పనిని నమ్ముకొని ఉన్న కార్మికులను వేతనాలు పేరుతోనూ, అక్రమ తొలగింపులతోనూ, రాజకీయ వేధింపులతోనూ తొలగించడం దారుణమన్నారు. 9, 10 తరగతులకు వంట చేస్తున్న కార్మికులకు వేతనం నిర్ణయించి అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కార్మికులకు మాత్రం న్యాయం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా తొలగింపులు, వేధింపులు ఆపాలని, కార్మికులకు వేతనాలు పెంచాలని, అన్ని స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, స్కూల్ శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్న భోజనం, శానిటేషన్ కార్మికులు

ఎస్‌పిని కలిసిన గొండు సీతారాం

ఎస్‌పిని కలిసిన గొండు సీతారాం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ గొండు సీతారాం బుధవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ నిమిత్తం తీసుకోవలసిన చర్యలు, వివిధ శాఖల సమన్వయంతో అనకాపల్లి జిల్లా పోలీసులు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీకి తెలియజేశారు. ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టాలని, బాలలపై జరిగే అకృత్యాలు అరికట్టేందుకు పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, నిందితులకు శిక్షలు పడేవిధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. మాదకద్రవ్యాలు సేవించ కుండా ఉండేందుకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శ్రీమతి కె.అనంతలక్ష్మి, బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, పి.ఓ.ఎన్.ఐ.సి కే.ఎల్.మనోహర్, పి.ఓ.ఐ.సి.పి.లక్ష్మి లు పాల్గొన్నారు.

ఎన్ఎవబి పోలీస్ అధికారులతో ఎస్పీ సమావేశం

మాట్లాడుతున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి-అనకాపల్లి :జిల్లాలోని వాకపాడులో నావికా ప్రత్యామ్నాయ స్థావరంకు అప్పగించనున్న భూముల సర్వేను బంగారమ్మపాలెం గ్రామ మత్స్యకారులు అడ్డగించిన సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జిల్లా పోలీస్ కార్యాలయంలో పరవాడ, నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బంగారమ్మపాలెం మత్స్యకారుల సమస్యలు సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల గూర్చి అధికారులకు సూచనలు చేశారు. ఈ సమస్యకు సంబంధించి జిల్లా కలెక్టర్ కి నివేదిస్తానన్నారు. సమావేశంలో ఎస్‌బి డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, పరవాడ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు, రాంబిల్లి ఇన్స్పెక్టర్ నరసింగరావు, నక్కపల్లి సిఐ రామక్రిష్ణ, నక్కపల్లి ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ఎస్సై విభీషణ రావు తదితరులు పాల్గొన్నారు.

అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-రాంబిల్లి : అక్రమంగా లే ఆఫ్ ప్రకటించిన అభిజిత్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన రాంబిల్లి బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం జోక్యం చేసుకొని అచ్యుతాపురం సెజ్‌లో ఉన్న అభిజిత్ కంపెనీ అక్రమ లే ఆఫ్ ఎత్తివేసి, వెయ్యి మంది కార్మికులకు తక్షణమే ఉపాధి కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అభిజిత్ కంపెనీ ఉన్న ఫలంగా కంపెనీ మూసివేయడంతో వెయ్యి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని అభిజిత్ కంపెనీని తెరిపించే విధంగా చర్యలు చేపట్టాలని, అంతవరకు కార్మికులకు జీతాలు చెల్లించాలని, పెండింగ్ బోనస్ తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.చిన్న, నూకరాజు, నారాయణరావు, అప్పారావు, సత్తియ్య, కార్మికులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న కార్మికులు

పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణానికి రూ.9.4 కోట్లు

ప్రజాశక్తి- కె.కోటపాడు :మాడుగుల నియోజకవర్గంలోని 62 పాఠశాలల్లో ప్రహరీ గోడలు నిర్మాణానికి 9 కోట్ల 40 లక్షల 78 వేల రూపాయలు నిధులు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కే కోటపాడు మండలంలో 22 పాఠశాలలకు రూ.3 కోట్ల 74 లక్షలు, దేవరాపల్లి మండలంలో 18 పాఠశాలలకు రూ.2 కోట్ల 76 లక్షలు, చీడికాడ మండలంలో 11 పాఠశాలలకు రూ.కోటీ 50 లక్షలు, మాడుగుల మండలంలో 11 పాఠశాలలకు రూ.1.40కోట్లు విడుదలయ్యాయన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారు, గవిరెడ్డి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ముసిడిపల్లి గ్రామంలో శ్మశాన వాటికకు రహదారి నిర్మాణానికి మంగళవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం తర్వాత స్మశాన వాటికలను అభివృద్ధి పరుస్తామని చెప్పారు. త్వరలో జరగనున్న సాగునీటి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పోటీపడి గొడవలకు ఆస్కారం ఇవ్వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శరఖాన సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కూటమి నాయకులు పోతల పాత్రునాయుడు, రాయపరెడ్డి కృష్ణ, రామ్మూర్తి నాయుడు, సోమిరెడ్డి గోవింద, చల్లా నానాజీ, కొమర బాబురావు, పెద్దాడ వెంకటరమణ, గర్రెడ్డి కొండలరావు, గంధం జగన్, చల్లా తాతయ్యలు, మొల్లి కృష్ణమూర్తి, తహసీల్దార్ పి.లక్ష్మిదేవి, ఎంపీడీఓ ఎంవి.సువర్ణరాజు, ఎస్ఐ టి.మల్లేశ్వరరావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆవు పాలు సేకరణ ధర తగ్గించడం సరికాదు

కె.కోటపాడులో పాడిరైతుల నిరసన

ప్రజాశక్తి-కె.కోటపాడు

విశాఖ డెయిరీ యాజమాన్యం ఆవుపాలు సేకరణ తగ్గించడంపై డెయిరీ డిఎమ్ ఆఫీస్ వద్ద బుధవారం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం డిఎమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, రైతు సంఘం జిల్లా కోశాధికారి జి.నాయిన బాబు మాట్లాడుతూ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల పరిధిలో రైతాంగానికి వ్యవసాయం గిట్టుబాటుగాక కష్టానికి తగ్గ ప్రతిఫలం రాక పాడి పైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. పశుదాణా ధర పెరిగిన నేపథ్యంలో రైతులకు పాల సేకరణ ధర పెంచాల్సి ఉండగా, లీటర్ వద్ద రూ.3 తగ్గించడం దారుణమన్నారు.

పలు చోట్ల రైతుల నిరసనలు

ప్రస్తుత పశుదాణా ధరలు బాగా పెరిగిన నేపథ్యంలో లీటర్ ఆవు పాలుకు రూ.50, గేదె పాలుకు రూ.100 చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రొంగలి ముత్యాల నాయుడు, ఈర్లె నాయుడు బాబు, పెనుగంటి నాయుడు, ఎర్ర దేవుడు, రైతులు పాల్గొన్నారు.

తోటాడలో..

మునగపాక : విశాఖ డెయిరీ పాల సేకరణ ధరను తగ్గించి పాడి రైతుల ఆదాయాలకు గండి కొట్టడాన్ని వ్యతిరేకిస్తూ మండలంలోని తోటాడ పాల సేకరణ కేంద్రం వద్ద బుధవారం రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటికే పాల సేకరణ రైతులకు ఇవ్వాల్సిన బోనస్ నివ్వకుండా విశాఖ డెయిరీ ఎగ్గొట్టిందని తెలిపారు. రైతుల డబ్బులతో ఉన్న డెయిరీ ఆస్తులను పాలకవర్గం ఇష్టానుసారంగా ఖర్చు చేస్తూ అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని విమర్శించారు. డెయిరీ యాజమాన్యం తగ్గించిన పాల సేకరణ ధర పెంచకపోతే ఈ నెల 29న విశాఖ డెయిరీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాండ్రేగుల రామ సూరప్పారావు, కృష్ణ, పాల రైతులు పాల్గొన్నారు.

మునగపాకలో నిరసన వ్యక్తం చేస్తున్న పాడిరైతులు

వెంకటాపురంలో..

పెరిగిన ధరలకు అనుగుణంగా పాలు సేకరణ ధరలు పెంచాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మునగపాక మండలం వెంకటాపురం పాల సేకరణ కేంద్రం వద్ద బుధవారం పాల రైతులు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ విశాఖ డెయిరీ అవినీతి అక్రమాలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పాల రైతులకు బోనస్ వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సిరి వరహాలరాజు, ఏదూరి రమణ, పండూరి తాతయ్య, చిన్ని రామారావు, సుందరపు అప్పారావు, పండూరి లక్ష్మి, కే నాగరాజు, పి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్య మనవడి నిశ్చితార్థంలో కొణతాల

మాజీ ఉపరాష్ట్రపతి మనవడి నిశ్చితార్థంలో ఎమ్మెల్యే కొణతాల

ప్రజాశక్తి-అనకాపల్లి : గుంటూరులో బుధవారం జరిగిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడి నిశ్చితార్థ వేడుకలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. రామకృష్ణను వెంకయ్యనాయుడు ఆప్యాయంగా పలకరించారు.

భూ రీ సర్వేలో సమస్యలపై అర్జీలు

ప్రజాశక్తి-కోటవురట్ల :మండలంలోని అన్నవరం గ్రామంలో సర్పంచ్ సుబ్బలక్ష్మి, తహసీల్దార్ తిరుమలరావు అధ్యక్షతన బుధవారం రెవెన్యూ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, రీ సర్వే జరగక ముందు ప్రభుత్వ భూమి 214 ఎకరాలు ఉండగా రీ సర్వే అనంతరం 190 ఎకరాలు, ఈనాం భూమి గతంలో 81 ఎకరాలకు గాను ప్రస్తుతం 74 ఎకరాలు మాత్రమే చూపుతుందని దీనిపైన విచారణ చేపడతామని చెప్పారు. ఈ గ్రామసభకు దాదాపు65 వరకు ఫిర్యాదులు అందినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. రైతులు ఫిర్యాదులపై తహసీల్దారు తిరుమల బాబును వివరణ కోరగా... రీ సర్వేలో తప్పులు జరిగిన విషయం వాస్తవమేని, వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, రైతులు ఆందోళన చెందవలసిన పనిలేదని తెలిపారు. కాగా మధ్యాహ్నం అధికారులు అందుబాటులో లేకుండా అధికార టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన విందు భోజనానికి హాజరు కావడం పట్ల పలువురు రైతులు, గ్రామస్తులు పలు రకాలుగా విమర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు రమణమ్మ, వైసిపి నాయకులు అయ్యప్ప రెడ్డి బాబ్జి, టిడిపి నాయకులు విశ్వనాథం, డిటి రమేష్, ఆర్ ఐ ఊర్ధ్వరావు, మండల సర్వేయర్ శ్రీనివాస్ పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

కోటవురట్ల మండలం అన్నవరంలో వినతులు స్వీకరిస్తున్న అధికారులు

గొలుగొండ : మండలంలోని చీడిగుమ్మల గ్రామంలో తహశీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం రీ సర్వేపై గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భూ సమస్యలపై 22 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమస్యలను 15 రోజుల వ్యవధిలో పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చైనులు, ఆర్ఐ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని గొట్టివాడ పంచాయితీలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులో భూ రీ సర్వే సమస్యలపై 54 అర్జీలు అందినట్లు స్థానిక తహసీల్దార్ బి.చిన్నికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలపై దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రీ సర్వే డిటి గణేష్, మండల సర్వేయర్ అప్పారావు, సర్పంచ్ సాలాపు మీనా వెంకటేశ్వరరావు, ఎంపిటిసి బొండా శేషు కుమారి సత్యారావు, వీఆర్వో రామ అప్పారావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : రెవెన్యూ సంస్థల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దారు ఎం.లక్ష్మి అన్నారు. మండలంలోని కొండపాలెం గ్రామంలో బుధవారం జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మత్స్యకర్ల వెంకట స్వామి నాయుడు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో బుధవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. తహశీల్దారు జీవి జనార్ధన్ రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, గ్రామ సర్పంచ్ ఎస్ భాగ్యలక్ష్మి బాపు నాయుడు, కర్రి ఆదిబాబు, కర్రి నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అయోడిన్ ఉప్పు వాడకం పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మునగపాక : అయోడిన్ ఉప్పు వాడకంపై తిరుపతి ప్రజాప్రగతి ట్రస్ట్, న్యూట్రిషన్ ఇండియా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతో, క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రణతి హైస్కూల్లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అయోడిన్ లోపం వల్ల జరిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ మల్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అయోడిన్ లేని ఉప్పు వాడటం వల్ల ప్రమాదకరమైన రోగాలు గురికావాల్సి వస్తోందని పేర్కొన్నారు. పిల్లల్లో శారీరక, మానసిక లోపాలు తలెత్తుతాయని తెలిపారు. అయోడిన్ సాల్ట్ వాడకపోవడం వల్ల థైరాయిడ్, గోయిటర్ అనే గొంతు వాపుతో పాటుగా అనేక రకాల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్. దేవకాంత, క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మల్ల నాగేశ్వరరావు, ప్రణతి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆడారి సతీష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కత్తిసాము పోటీల్లో డిపిఎన్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి- కశింకోట : నంద్యాలలోని పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 20, 21, 22 తేదీలలో జరిగిన 68వ ఎస్ఙిఎఫ్ కత్తి సాము (ఫెన్సింగ్) పోటీలలో కశింకోట డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కోడూరు గుణశేఖర్ ప్రతిభ కనబర్చాడు. బాలుర అండర్-17 విభాగంలో ఫోయిల్ స్టయిల్లో కాంస్య పతకం సాధించినట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆచంట రవి బుధవారం తెలిపారు. పతకం సాధించిన గుణశేఖర్‌ను హెచ్ఎంతోపాటు పి డి. వేదుల ప్రభాకర్, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ నక్కా నాగమణి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

సిఎం సహాయ నిధికి రూ.2.50 లక్షలు వితరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రాంబిల్లి మండలం గురజాపాలెంలో గల స్మైరాక్స్ లైఫ్ సైన్స్ ప్రై లిమిటెడ్ కంపెనీ మేనేజ్మెంటు, ఉద్యోగులు నుండి సేకరించిన రెండు లక్షల 50వేల రూపాయలు చెక్కును బుధవారం కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు ఎస్వి.రావు తరపున డిప్యూటీ జనరల్ మేనేజరు సిహెచ్వి. రాంప్రసాద్ జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్‌ను కలెక్టరేట్ చాంబరులో కలిసి అందజేసారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోలు ఇఇ పి.ముకుందరావు, ఇంజనీరింగు డిపార్టుమెంటు జె.జగదీష్, హెచ్ఆర్వి.వాసు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు చేయాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26న ప్రారంభం కానున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తి బాధ్యత తీసుకొని పెద్ద ఎత్తున నమోదు చేయించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు పిలుపునిచ్చారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామస్థాయి నుండి కమిటీలు ఏర్పాటు చేసుకొని మహానాడులో రాష్ట్ర కమిటీని రాష్ట్ర అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 50,000 సభ్యత్వ నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, అధికార ప్రతినిధి కడిమిశెట్టి నర్సింగరావు, ఉపాధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు, తెలుగు యువత జిల్లా అధికారి ప్రతినిధి బొడ్డేడ మురళి, టిఎన్టియుసి జిల్లా కార్యదర్శి బుద్ధ భువనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో పరిశ్రమలు నెలకొల్పాలి

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం నియోజకవర్గంలో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేసి, పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పివిఎస్ఎన్.రాజు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక కార్పొరేషన్ ఛైర్మన్ మంతెన రామరాజును కోరారు. ఈ మేరకు రామరాజుతో జనసేన తనే బేటీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, ఉపాధి రంగాల్లో చోడవరం నియోజకవర్గం వెనుకబడి ఉందని చెప్పారు. నియోజకవర్గంలో కనీసం ఒక్క పరిశ్రమ కూడా లేదన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన వసతులను ఎపిఐఐసి ద్వారా కల్పిస్తే ఇక్కడ ఉన్న యువతతో పాటు మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

ఎన్టీఆర్ ఆసుపత్రిలో సీటీ స్కాన్ సేవలు పున:ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో సిటీ స్కాన్ సేవలు బుధవారం నుంచి ప్రారంభించినట్లు జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సిటీ స్కాన్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ స్కాన్ సేవలు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవతో ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో ప్రజలకు, రోగులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. గత రెండు రోజులుగా దీనిపై ట్రైల్ రన్ నిర్వహించామన్నారు. 2023 డిసెంబర్‌లో ఒక కోటి 85 లక్షల రూపాయల వ్యయంతో ఆదానీ గ్రూప్ సిఎస్ఆర్ నిధులతో ఈ సిటీ స్కాన్‌ను ఆసుపత్రికి అందించిందన్నారు. టెక్నికల్ స్టాఫ్ లేకపోవడంతో ఇంతవరకు ఈ సేవలు ప్రజలకు అందుబాటులోకి రాలేదని చెప్పారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ దీనిపై ప్రధానంగా దృష్టి సారించి, వారి చొరవతో సిబ్బంది నియామకం చేపట్టి సిటీ స్కాన్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. ఒక రేడియాలజిస్ట్, ఇద్దరు టెక్నీషియన్లు, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్లను ప్రభుత్వం నియమించిందన్నారు. ఇకపై పేదలు ఒక రూపాయి ఖర్చు లేకుండా ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ సేవలను ఉచితంగా పొందవచ్చన్నారు. ప్రారంభమైన మొదటి రోజే తలకు తీవ్ర గాయాలైన ఇద్దరు వ్యక్తులకు సిటీ స్కానింగ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రిలో బుధవారం ప్రారంభమైన సిటీ స్కాన్ సేవలను వైద్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు పర్యవేక్షించారు. రేడియాలజిస్ట్ డాక్టర్ అర్పియా రహీం ఇతర సిబ్బందికి సూచనలు చేశారు.

ప్రారంభమైన సీటీ స్కాన్

టిడ్కో చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే కొణతాల

ప్రజాశక్తి-అనకాపల్లి : మంగళగిరిలో టిట్కో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వేములపాటి అజయ్ కుమార్‌ను బుధవారం అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట జనసేన నెల్లిమర్ల శాసన సభ్యులు లోకం మాధవి, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, కాకినాడ రూరల్ పంతం నానాజీ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీను, భీమిలి జనసేన నేత పంచకర్ల సందీప్ ఉన్నారు.

చిరువ్యాపారి పూరిపాక కూల్చివేత

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం ఎల్‌బిపి.అగ్రహారం గ్రామంలో ఓ చిరువ్యాపారికి జీవనాధారమైన పూరిపాకను ఓ కుటుంబం కూల్చివేసింది. గ్రామానికి చెందిన బోయిన అర్జున గత 40 ఏళ్ళుగా స్థానిక గుప్తాగారి షాప్ పక్కన పూరిపాక నిర్మించుకుని ఇడ్లీ అమ్ముతూ జీవనం సాగించేవాడు. బోయిన అర్జున గత నెలలో మరణించారు. అదే పాకలో భార్య, కుమార్తె ఇడ్లీ అమ్ముతూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ పూరిపాక పక్కన ఉన్న ఇంటి యజమాని బొబ్బిలి అర్జున, అతని భార్య కలిసి తమ ఇంటికి ప్రహరీ నిర్మించడానికి అడ్డంగా ఉందని పూరిపాకను బుధవారం నెలమట్టం చేశారు. దీంతో బాధితులు లబోదిబోమన్నారు. తమకు జీవనాధారమైన పూరిపాకను కూల్చివేసిన బొబ్బిలి అర్జున, ఆయన భార్యపై చర్యలు తీసుకోవాలని బాధితులు బోయిన అర్జున భార్య, కుమార్తె దేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి వివరాలు సేకరించారు.

పాక కూల్చివేసిన ప్రాంతంలో బాధితురాలు

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ దుర్మరణం

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని వెంకన్నపాలెం జంక్షన్ సమీపంలో ఉన్న స్విమ్మింగ్ ఫూల్ వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చీడికాడ మండలం బి.సింగవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దాడి రాము (33) మృతి చెందాడు. ఆటో డ్రైవర్ రాము తన ఎపి39విసి 7796 నెంబర్ గల ఆటోలో బుధవారం రాత్రి అనకాపల్లి నుండి స్వగ్రామానికి వస్తున్నాడు. వెంకన్నపాలెం స్విమ్మింగ్ ఫూల్ వద్ద వద్దకు వచ్చేసరికి ఆటోను అనకాపల్లి వైపు వెళ్తున్న ఎపి 30వి 3841 నెంబర్ గల ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందగా, ఆటోలో బి.సింగవరం గ్రామానికి చెందిన శరగడం లక్ష్మి, శరగడం పూర్ణ చంద్రరావులకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రులు ఇద్దరినీ వైద్యసేవలు నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు.

లైంగిక దాడి కేసులో మూడేళ్ల జైలు

ప్రజాశక్తి- అనకాపల్లి : మైనర్ వికలాంగ బాలికపై లైంగిక దాడికి పాల్పిడిన కేసులో నిందితుడికి మూడేళ్ల కారాగార శిక్ష, 30 వేల రూపాయల జరిమానా విశాఖపట్నం పోక్సో కోర్టు బుధవారం విధించింది. ఎస్పీ కార్యాలయం అందించిన వివరాల ప్రకారం అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం జేపీ అగ్రహారానికి చెందిన కాకర దాసు 2014 జులై 6న అదే గ్రామానికి చెందిన మైనర్ దివ్యాంగ బాలిక పై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో బాధితురాలు తల్లి పోలీసుల్ని ఆశ్రయించగా, జులై 7న పోక్సో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తగిన ఆధారాల్ని కోర్టు ముందుంచారు. దీంతో నేరం రుజువు కావడంతో పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనందిని తీర్పు ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఆ సొమ్ము చెల్లించాలని ఆదేశించారు.

సిసి రోడ్లు, డ్రైయినేజీల నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల మేజర్ గ్రామ పంచాయతీ గవరపేట వీధి రామాలయము దగ్గర నుండి శివాలయం వరకు సిసి రోడ్, సీసీ డ్రైన్ 20 లక్షల రూపాయలతో గవరపేట వీధికు, ప్రమీల నగర్ ఎల్లయ్య కాలువ సిసి డ్రైన్ 18 లక్షలు తో చేపట్టే పనులకు బుధవారం గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవరపేట వీధిలో గత 30 సంవత్సరాల నుండి మురుగు నీటి కాలువ సంబంధించి ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక మురికినీటి కాలువ సమస్య తీరుతుందన్నారు. ప్రమీల నగర్ నందు గల ఎల్లయ్య కాలువ పనులు ఎంపీటీ గొర్లి సూరిబాబు మండల నిధులను ఖర్చు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చదరం నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ విల్లూరి సూర్యకుమారి చంద్రశేఖర్, పిల్ల హర శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ చదరం చిన్న, ఎంపిటిసి పంచదారల కన్నారావు, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ జిల్లా కమిటీ మెంబర్ పీలా విశ్వేశ్వర రావు, పీలా తాతునాయుడు, స్కూల్ చైర్మన్ బలరాం పాల్గొన్నారు.

అధ్వానంగా ఉపమాక పుష్కరిణి

-నిండా పేరుకుపోయిన నాచు, గడ్డి
-స్నానాలకు అవస్థలు పడుతున్న భక్తులు
-పట్టించుకోని టిటిడి అధికారులు

వ్యర్థాలతో నిండిన పుష్కరిణి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో ఉపమాక పుష్కరిణి నిండా పేరుకుపోయిన నాచు, గడ్డి వ్యర్థాలతో అధ్వానంగా దర్శనమిస్తుంది. పుష్కరిణి చెత్తా చెదారం, వ్యర్థాలతో నిండి ఉండటంతో భక్తులు స్నానాలు ఆచరించలేని పరిస్థితి నెలకొంది. కనీసం స్నాన ఘట్టాల వద్ద కూడా కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంది.

ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వేంకటేశ్వరస్వామి వారి బంధర సరస్సు అంటే ఒక పవిత్రమైన పుష్కరిణి. పుష్కరిణిలో కాళ్ళు కడుక్కుని, నెత్తిపై కాసిన్ని జలాలు జల్లుకుంటే సకల పాపాలు హరిస్తాయని, పుణ్యం వస్తుందని భక్తుల విశ్వాసం. గతంలో పుష్కరిణి చాలా ఆహ్లాదకరంగా దర్శినమిచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించలేదు. గత ఏడాది పుష్కరిణి అంతా నాచు మొక్కలు, గడ్డి, ఇతర వ్యర్థాలు, ప్లాస్టిక్, చెత్త గుడ్డలతో నిండి, నీరంతా కలుషితమై దుర్వాసన రావడంతో టీటీడీ అధికారులు స్పందించి, చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గత ఏడాది మే, జూన్ నెలలో చెరువులో ఉన్న కలుషితమైన నీటిని, వ్యర్థాలు, బురదను తొలగింపు చర్యలు చేపట్టారు. తదనంతరం కురిసిన వర్షాలకు చెరువులో నీరు చేరడంతో మరలా నాచు, గడ్డి విపరీతంగా పెరిగాయి. దీకి తోడు చెరువు బురదమయంగా మారింది. స్నాన ఘట్టాల వద్ద కూడా నాచు, గడ్డి విపరీతంగా పెరిగి, బురద మయంగా ఉండటంతో భక్తులు, గ్రామస్తులు టీటీడీ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సుదూరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల్లో చాలా మంది పుష్కరిణిలో స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకుంటారు. చెరువు అధ్వానంగా ఉండటంతో భక్తులు స్నానాలు ఆచరించడానికి నానా అవస్థలు పడుతున్నారు. గ్రామస్తులు కూడా చెరువులో స్నానాలు ఆచరిస్తూ ఉంటారు. చెరువు అపరిశుభ్రంగా ఉండడంతో స్నానాలు చేసేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నవంబర్ 2 తేదీ నుండి కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఉపమాక, నక్కపల్లి గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఉపమాక శివాలయం, వెంకన్న ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుంటారు. శని, సోమవారాల్లో వేలాది మంది భక్తులు తరలివస్తూ ఉంటారు. వీరిలో చాలామంది భక్తులు పుష్కరిణిలో స్నానాలు ఆచరిస్తారు. పుష్కరిణిలో కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంది.

టీటీడీ అధికారులు స్పందించి చెరువులో నాచు, గడ్డి, వ్యర్థాలను తొలగింపు చర్యలు చేపట్టాలని భక్తులు, గ్రామస్తులు కోరుతున్నారు. చెరువులో నాచు, గడ్డి ఏర్పడకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పుష్కరిణిలో స్నానాలు ఆచరించే విధంగా స్నాన ఘట్టాలను సిద్ధం చేయాలని టీటీడీ అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మ్యాపును పరిశీలిస్తున్న జెసి జాహ్నవి

పునరావాస స్థలాలను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి -నక్కపల్లి:వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు గుర్తించిన స్థలాలను బుధవారం జాయింట్ కలెక్టర్ జాహ్నవి పరిశీలించారు. ముందుగా భూసేకరణ గ్రామాలైన మూలపర్ర, పాటిమీద, తుమ్మలపేట, తమ్మయ్యపేట తదితర గ్రామాల్లో పర్యటించారు. భూసేకరణలో ఇల్లులు కోల్పోతున్న నిర్వాసితుల వివరాలను ఏపీఐఐసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మ్యాప్‌ను పరిశీలించారు. పునరావాసం కల్పించేందుకు ఉద్దండపురం, బోదు గల్లం రెవెన్యూ పరిధిలో గుర్తించిన స్థలాలను పరిశీలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వివి రమణ, డిటి అన్నాజీరావు, ఆర్ఐ కన్నబాబు, ఏపీఐఐసీ అధికారులు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో సీతారామరాజు

ఉపాధి హామీ పనులపై సమీక్ష

ప్రజాశక్తి- నక్కపల్లి:మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి.సీతారామరాజు బుధవారం ఉపాధి పనులపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయా గ్రామాల వారీగా గుర్తించిన పనులు, ఉపాధి కూలీలకు పని దినాలు కల్పించడం వంటి వాటిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భాగ్యలత, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగలు

-పట్టించుకోని ఆ శాఖ యంత్రాంగం

ప్రజాశక్తి- కోటవురట్ల: మండలంలో అన్నవరం గ్రామం వేములపూడి వెళ్లే రహదారి వద్ద విద్యుత్ స్తంభం ట్రాన్స్‌ఫార్మర్ తుప్ప తీగలు అల్లుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ లైను కావడంతో ఏ క్షణాన ఏ ప్రమాదం మంచుకు వస్తుందోనని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఆధార్ క్యాంప్ ఏర్పాటుచేయాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని మత్స్యకారు గ్రామమైన రాజయ్యపేట సచివాలయంలో ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు, వార్డ్ మెంబర్ మైలపల్లి మహేష్ బాబు కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవో డి. సీతారామరాజుకు ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. రాజయ్యపేట స్కూల్లో పిల్లలకు తల్లికి వందనం వర్తింప చేసేందుకు స్కూల్ రికార్డులో ఒకలాగా, ఆధార్ కార్డులో మరొక లాగా వివరాలు నమోదై ఉన్నాయని, సరి చేసేందుకు ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరారు.

వినతి పత్రం ఇస్తున్న వార్డు మెంబర్

అనుమతి లేకుండా కలపను విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ:అటవీ శాఖ అనుమతి లేకుండా సిల్వర్ ఓక్, నీలగిరి, అకేసియా వంటి చెట్లను అనధికారికంగా తరలిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని అటవీ శాఖ రేంజ్ అధికారి శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని సావ్వా పంచాయితీ సొవ్వ, కాగువలస, మాలివలస, పనసవలస, ఒడియావలస, గొప్పులవలస గ్రామాల్లో సందర్శించి తోటలను పరిశీలించారు. అక్కడక్కడ నీలగిరి, అకేసియా చెట్లు నరికి తరలించడానికి స్టాక్ చేసి ఉంచి ఉండటాన్ని గుర్తించారు. అనధికారికంగా తరలించడానికి సిద్ధంగా ఉంచినట్లు గుర్తించడం జరిగిందని, దీనిపై వాస్తవాలను వెలికి తీసి చర్యలు తీసుకోవడానికి ఉన్నత అధికారులకు సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు.

మాజీ సర్పంచ్ బెన్నయ్యనాయుడు మృతి

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పాకలపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేడిశెట్టి బెన్నయ్యనాయుడు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విశాఖలో వైద్యం పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. సుమారు 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో పాకలపాడును కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా చేస్తూ తిరిగి లేని నాయకుడిగా ఎదిగారు. 1986 ఆయన రాజకీయ ఆరగ్రాటం చేసి ఓటమి తెలియని నేతగా ఎదిగి అందరూ మన్ననలు పొందారు. తంగేడు రాజుల దగ్గర నుంచి మాజీ ఎమ్మెల్యే ముత్యాల పాప, మాజీ మంత్రి బాలరాజు వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాల నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. బెన్నయ్యనాయుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

బెన్నయ్యనాయుడు (ఫైల్‌పాటొ)

వరిలో మేలైన యాజమాన్య పద్ధతులు ఆచరించాలి

పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది '

ప్రజాశక్తి -నక్కపల్లి:వరిలో మేలైన యాజమాన్య పద్ధతులు ఆచరించాలని బిసిటీ - కృషి విజ్ఞాన కేంద్రం, సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ సూచించారు. మండలంలో ఉద్దండ పురంలో వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వరి పొలాలను పరిశీలించి, తెగుళ్లు, చీడపీడల నివారణ చర్యలు గూర్చి రైతులకు వివరించారు. చీడపీడలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో సమగ్ర సస్యరక్షణ చర్యలే కీలకమన్నారు.ప్రధానంగా సిఫార్సు మేరకు ఎరువులు యాజమాన్యం చేపట్టాలన్నారు. గట్లు శుభ్రంగా ఉంచుకోవడం, పక్షి స్థావరాలు, వేప నూనె వాడటంతో పంటలో విష వ్యర్థాలు, అవశేషాలు నివారించ వచ్చునన్నారు. పొలం గట్లపై బంతిపూల మొక్కలను నాటడంతో దోమను తగ్గించడంతో పాటు, తెగుళ్లను అరికట్టవచ్చునన్నారు. మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఏఈఓ సత్యనారాయణ, విఏఏ రాకేష్ ,గ్రామ పెద్దలు , రైతులు పాల్గొన్నారు.

గొలుగొండ, బుచ్చయ్యపేట మండలాల్లో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

గొలుగొండ: మండలంలోని రావణాపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి కె.సుధారాణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలో ఆశించే ఆకుముడతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు సత్యనారాయణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ భవానీ, పశు వైద్యశాఖ అసిస్టెంట్లు అనుష, రైతులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట:
మండలంలో కేపీ అగ్రహారంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో భాస్కరరావు మాట్లాడుతూ వరిలో సుడి దోమ ఆకు ముడత, పాచి తెగులు గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ దేవర అప్పారావు, ఉప సర్పంచ్ దేవర ముసిలి నాయుడు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

'భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి'

ప్రజాశక్తి-గొలుగొండ:బ్రిటిష్ కాలం నుండి అన్ని పత్రాలతో గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనేతరుల భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అంటున్నామని తప్పితే, గిరిజనుల హక్కులని భంగం కలిగించాలనే ఉద్దేశ్యం తమకు లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు, గొలుగొండ మాజీ జెడ్పిటిసి చిటికెర తారక వేణుగోపాల్ అన్నారు. బుధవారం గొలుగొండ మండలం కృష్ణదేవిపేట అల్లూరి పార్కులో విలేకర్లతో మాట్లాడారు. ఈ భూములుకు ప్రభుత్వపరంగా ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చే వివిధ పథకాల రాయితీలను కోల్పోతున్నారన్నారు. గతంలో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని జీవో కూడా జారీ చేశారన్నారు. గిరిజన చట్టాలు హక్కులను గౌరవిస్తూనే గిరిజనేతర్ల జీవన ప్రమాణానికి ఉపయోగపడే విధంగా భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన కోరారు.

పంచారామ క్షేత్రదర్శినికి 2 నుంచి ప్రత్యేక బస్సులు

-ఆర్‌టిసి ఆర్‌ఎం అప్పలనాయుడు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కార్తీక మాసంలో నవంబర్ 2వ తేదీ నుంచి ప్రతి సోమవారమూ విశాఖ రీజియన్ పరిధిలోని వివిధ బస్సు కాంప్లెక్స్‌ల నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్‌టిసి విశాఖ రీజినల్ మేనేజర్ బి.అప్పలనాయుడు తెలిపారు. కార్తీకమాసంలో సోమవారం 5 ప్రముఖ శైవక్షేత్రాలు దర్శింపచేయాలనే ఉద్దేశంతో పంచారామ క్షేత్రదర్శినిని ప్రవేశ పెడుతున్నామని పేర్కొన్నారు. కార్తీకమాసంలో వచ్చే ప్రతి ఆదివారమూ సాయంకాలం 5 గంటలకు ద్వారకా బస్సు స్టేషన్ నుంచి బయలుదేరి మరునాడు సోమవారం మొదటగా అమరావతి (శ్రీ అమరేశ్వరుడు), భీమవరం (శ్రీభీమేశ్వరుడు), పాలకొల్లు (శ్రీ క్షీర రామలింగేశ్వరుడు), ద్రాక్షారామం (శ్రీ భీమలింగేశ్వరుడు), సామర్లకోట (శ్రీ కుమార రామలింగేశ్వరుడు) శైవక్షేత్రాలను ఒకే రోజు దర్శించు అవకాశం ఉంటుందన్నారు. ప్రయాణఛార్జి ఒక్కరికి సూపర్ లగ్జరీ రూ.2150, అల్ట్రా డీలక్స్ రూ.2100, ఇంద్ర – రూ.2600 అని తెలిపారు. టికెట్ కావల్సిన వారు ఆన్‌లైన్‌లో https:// www.apsrtconline.in% వెబ్ సైటులో విశాఖపట్నం పంచారామాలు రూట్ సెలెక్ట్ చేసి సీట్స్ రిజర్వ్ చేసుకోవాలని సూచించారు.

లంబసింగిటూర్

కార్తీకమాసం పురస్కరించుకొని పిక్నిక్‌లకు లంబసింగికి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు రీజినల్ మేనేజర్ అప్పలనాయుడు తెలిపారు. ఈ బస్సులు శని, ఆదివారాలలో ఉదయం 3 గంటలకు ద్వారకా బస్సుస్టేషన్ నుంచి బయలుదేరి లంబసింగి, తాజంగి డ్యామ్, కొత్తపల్లి వాటర్ ఫాల్స్, మోదమాంబ గుడి (పాడేరు), కాఫీతోటలు చూపించనున్నట్లు వివరించారు. ప్రయాణఛార్జి ఒక్కరికి అల్ట్రాడీలక్స్ రూ.800, ఎక్స్ ప్రెస్ రూ.650 గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

ధారమఠం

ధారమఠం టూర్‌కు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్‌ఎం చెప్పారు. ఈ బస్సులు శని, ఆదివారాలలో ఉదయం 7 గంటలకు ద్వారకా బస్సుస్టేషన్ నుంచి బయలుదేరి, శివాలయం, ధారమఠం వాటర్‌ఫాల్స్, అల్లూరి సీతారామరాజు మ్యూజియం, బొజ్జన్నకొండ (అనకాపల్లి) చూపించనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణఛార్జి ఒక్కరికి సూపర్ లగ్జరీ రూ.650, అల్ట్రా డీలక్స్ రూ.550గా నిర్ణయించినట్లు తెలిపారు. టికెట్ కావల్సిన వారు ఆన్‌లైన్‌లో కానీ, ద్వారకాబస్సుస్టేషన్ రిజర్వేషన్ కౌంటర్‌లో కానీ బుక్ చేసుకునే సౌకర్యం ఉందని చెప్పారు. వివరాలకు 9959225602, 9052227083, 9959225594, 9100109731 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

ఇవియే కాకుండా కార్తీకమాసములో విజ్ఞాన విహారయాత్రలకు అద్దె ప్రాతిపదికన బస్సులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు గ్రూపుగా వచ్చినచో వారు కోరిన రోజున టూర్ స్పెషల్స్ నడుపుతామని చెప్పారు.

వైద్యులు ప్రసాద్‌కు భారత్ శ్రీ అవార్డు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వి.ఎన్.వి.ఎస్.ప్రసాద్‌కు జాతీయ అవార్డు భారత్ శ్రీ వరించింది. బుధవారం స్థానిక విలేఖరులకు ఆయన ఇచ్చిన సమాచారం మేరకు... వైద్య ఆరోగ్య సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని జాతీయ ,అంతర్జాతీయ ఆరోగ్య అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు అర్థమయ్యేలా సులభ రీతిలో చెప్పి ప్రజల్ని చైతన్య వంతులుగా చేయటానికి చేసిన కృషికి గుర్తింపుగా జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ అవార్డు వచ్చే నెల 10న న్యూ ఢిల్లీలో కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా కాన్ఫరెన్స్ హాలులో ప్రదానం చేస్తారని తెలిపారు.జాతీయ అవార్డుకి ఎంపిక కావడంపై జిల్లా మలేరియా అధికారి కె.వరహాలు దొర, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి పి.జె.ఎం.ఆర్.పి.నాయుడు, మెడికల్ ఆఫీసర్లు శక్తి ప్రియ, వాసంతి తదితరులు అభినందనలు తెలిపారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి రత్నం

జిల్లా స్థాయి హాకీ పోటీలు

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి హాకీ క్రీడామైదానంలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం ఉమ్మడి జిల్లా అంతర్ పాఠశాలల అండర్ – 14 హాకీ బాలబాలికల ఎంపిక పోటీలను ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, హెచ్‌ఎం రాణి లలిత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం.వి నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ పోటీలలో ఎంపిక చేసిన జట్లు వచ్చే నెల నవంబర్ 8,9,10 తేదీలలో నక్కపల్లి లో నిర్వహించే 68వ స్కూల్ గేమ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల అండర్ – 14 హాకీ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కోచ్ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వాహిని ఎంపిక

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: ఉమ్మడి విశాఖ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 17 విభాగంలో హాకీ పోటీలలో యస్.రాయవరం బాలిక ఎంపిక యినట్లు వ్యాయామో పాధ్యాయుడు పిడి శ్రీను తెలిపారు. బుధవారం ఆయన రాయవరంలో స్థానిక విలేఖరులకిచ్చిన సమాచారం మేరకు.. యస్ రాయవరం హైస్కూల్లో చదువుతున్న బాలిక జి.వాహిని డిఎల్‌బి గ్రౌండ్ కైలాసపురంలో జరిగిన పోటీల్లో రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యిందన్నారు. విద్యార్థిని ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు ఎమ్మెస్ సత్యనారాయణ, పిడి శ్రీను, ఎస్‌ఎంసి చైర్మన్ ప్రసాద్, వైస్ చైర్మన్ అనిత అభినందించారు.

పిచ్చి మొక్కల తొలగింపు పనులు

గ్రామాల్లో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి–రోలుగుంట:మండలంలోని ఎంకె.పట్నం పంచాయతీ పెద్దపేట, చిన్నపేట గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి రాజుకుమార్ మాట్లాడుతూ, పంచాయతీ నిధులతో ఈ పనులు చేపట్టామన్నారు.

నగరంలో పాన్ ఇండియా చిత్ర యూనిట్ సందడి

మాట్లాడుతున్న హీరో కిరణ్ అబ్బవరం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : శ్రీ చక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్, కెఎ ప్రొడక్షన్స్ సంయుక్త పతాకంపై నిర్మించిన పాన్ ఇండియా చిత్ర యూనిట్ బుధవారం నగరంలో సందడి చేసింది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా డాబా గార్డెన్స్‌లోని ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, తాను తొలిసారిగా పాన్ ఇండియా సినిమాతో అడుగు పెడుతున్నానన్నారు. ఈ సినిమా ఈ నెల 31వ తేదీన విడుదల అవుతుందని చెప్పారు. అదే రోజు కాకినాడ, రాజమండ్రి నగరాల్లో కూడా సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. సుజిత్, సందీప్ రచన, దర్శకత్వంలో సినిమా బాగా వచ్చిందని పేర్కొన్నారు. సామ్ సిఎస్.వీనుల విందుగా సంగీతం అందించారని ప్రశంసించారు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అదిరిపోయే రేంజ్‌లో ఉంటుందన్నారు. నయన సారిక, తన్వీరామ్ ఇద్దరు హీరోయిన్లకు ప్రాధాన్యత ఉందన్నారు. తాను కొంచెం గ్యాప్ తరువాత చేసిన కంటెంట్ ఉన్న సినిమా అని చెప్పారు. ఇదొక పీరియాడికల్ థ్రిల్లర్ సినిమా అని తెలిపారు. చిత్రం ట్రైలర్ గురువారం విడుదల చేస్తున్నామని చెప్పారు. విశాఖ సిటీ తనకు ఎంతో సెంటిమెంట్ అన్నారు. ఆర్‌కె బీచ్‌లో ఆడుకున్న రోజులు మరచి పోలేదని చెప్పారు. ఇది పూర్తిగా కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అన్నారు. శరణ్య, అన్నపూర్ణ వంటి సీనియర్ నటులు నటించారని తెలిపారు. నిర్మాత గోపాలకృష్ణారెడ్డి అభిరుచి ఉన్న నిర్మాత అని కొనియాడారు. పాతకాలం నాటి పద్ధతిగా ఉండే అమ్మాయి మాదిరి హీరోయిన్ పాత్ర ఉంటుందని, ఇందులో 5 పాటలు ఉన్నాయని ఒక ప్రశ్నకు బదులుగా చెప్పారు. జాతర సాంగ్‌కు మంచి స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.

పరీక్ష ఫీజు తగ్గించిన ఎయు

ప్రజాశక్తి–ఎంవిపి కాలనీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థుల వినతిని అధికారులు పరిశీలించి ప్రస్తుతం ఉన్న సెమిస్టర్ పరీక్ష ఫీజులో రూ.450 తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. బుధవారం ఏయు ఆర్ట్స్ కళాశాల చెందిన పలువురు విద్యార్థులు అధికారులను కలిసి లిఖిత పూర్వకంగా పరీక్ష ఫీజును తగ్గించాలని, గడువును నవంబర్ 2వ తేదీ వరకు పొడిగించాలని ఎయు వీసీ ఆచార్య జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనంజయరావులకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల విజ్ఞాపనను పరిశీలించిన అధికారులు వెంటనే ఫీజును తగ్గిస్తూ నిర్ణయం తెలుసుకొని అక్కడికక్కడే సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య జి.శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు విశ్వవిద్యాలయంలో స్నేహపూర్వకమైన వాతావరణాన్ని కల్పించామన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని సూచించారు. త్వరలో ఏయులో డ్యూయల్ డిగ్రీ విధానాన్ని సైతం అమలు చేస్తామని చెప్పారు. విద్యార్థులు తమ సమయాన్ని కేవలం జ్ఞాన సంపాదనకు వెచ్చించాలని, ఉన్నత ఆశయాలతో ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య జి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నర్సుల సంఘం ఎన్నికల్లో గంగాభవాని ప్యానెల్ విజయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఏపీ ప్రభుత్వ నర్సుల సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా కమిటీ ఎన్నికలు బుధవారం కెజిహెచ్ ఆవరణలోని క్లాక్ రూములో జరిగాయి. ఈ ఎన్నికలలో టి.గంగాభవాని ప్యానెల్ ఘనవిజయం సాధించింది. అధ్యక్షురాలిగా గంగాభవాని గెలుపొందారు. మొత్తం ఓట్లు 555 కాగా, దాదాపు 90 శాతం పోలయ్యాయి. గంగాభవానికి 336 ఓట్లు లభించి గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా ఎం. ఇందిర 371 ఓట్లు, కార్యదర్శిగా జివిఎస్ వరలక్ష్మి 319 ఓట్లు, కోశాధికారిగా బుద్ధరాజు వంశీ 329 ఓట్లు పొంది విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులుగా ఎస్.మెహర్ శాంతి 390 ఓట్లు, వియ్యపు వినీల 343 ఓట్లు, దాసరి లిల్లీ గ్రేస్ 303 ఓట్లు, ఎస్. గంగాగౌరి 290 ఓట్లు, టి.పద్మజ 259 ఓట్లు సాధించి విజేతలుగా నిలిచారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరిగింది. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఎన్నికల అధికారిగా సహకార సహాయ రిజిస్ట్రార్ బి.శ్రీనివాస్ వ్యవహరించారు.

పందిమెట్టలో మద్యం షాపు పెట్టొద్దు

-ఐద్వా నాయకులు కె.మణి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దసపల్లా హిల్స్ పందిమెట్ట ప్రాంతంలో కొత్తగా మద్యం షాపు వద్దని స్థానిక ఐద్వా నాయకులు కె.మణి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఐద్వా ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇప్పటికే ఉన్న మద్యం షాపుల వల్ల మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నవి సరిపోవు అన్నట్టుగా ప్రజలు నివాసముండే ప్రాంతాల్లో కొత్త మద్యం షాపులు తెరవడం దారుణమని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చి ఈ రకంగా ఆంధ్రప్రదేశ్‌లో మద్యాన్ని ప్రోత్సహించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఇటీవల కాలంలోనే పంది మెట్ట ప్రాంతంలో తాగుబోతులు మహిళల జాకెట్లు చింపడం, ఆడపిల్లలను వేధించడం, చిన్నపిల్లలను ఆటపట్టించడం జరిగిందని, ఇటువంటి చర్యలు ఆపే ప్రయత్నం చేయకపోగా, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రోత్సహించేలా ఉండడం సబబు కాదన్నారు. నివాస ప్రాంతాలకు 500 మీటర్ల లోపు మద్యం షాపులు పెట్టరాదని నిబంధన ఉన్నప్పటికీ, నాయకుల అండదండలతో యథేచ్ఛగా ఏర్పాటుచేస్తున్నారని, వెంటనే వీటి లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే స్థానిక ప్రజానీకంతో కలిసి మద్యం షాపులు తామే మూయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొని మద్యం దుకాణం మూసివేయాలని నినదిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు.

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు షష్టిపూర్తి శుభాకాంక్షలు
అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా?
అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు,
ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని
ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	: 9490099125	పూర్ణమార్కెట్	: 9490099676
మధురవాడ	: 8008596645	జగదాంబ	: 9490099434
గాజువాక	: 9849392359	జివియంసి	: 9490099483
అనకాపల్లి	: 8008736188	ద్వారకానగర్	: 9490099672
చోడవరం	: 9490099141	కంచరపాలెం	: 9490099135
నర్సీపట్నం	: 9440280411	మాదవధార	: 9490099675
పాడేరు	: 9490099142		